


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
నవంబర్ 8, 2024

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

## శ్రీశైలం, సాగర్‌ను ఖాళీ చేస్తారా?

### ఏపీ, తెలంగాణపై కృష్ణా బోర్డు ఆగ్రహం

జల విద్యుత్ ఉత్పత్తితో రిజర్వాయర్లను.. ఖాళీ చేస్తున్న 2 రాష్ట్రాలు

విద్యుదుత్పత్తిపై ఆర్ఎంసీ సమావేశం నిర్వహించాలని బోర్డు నిర్ణయం

ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తితో నేటి సమావేశం వాయిదా



అమరావతి: శ్రీశైలం, నాగార్జున సాగర్‌లో విద్యుదుత్పత్తిని నిలిపేసి, జలాలను సంరక్షించాలన్న తమ ఆదేశాలను ఏపీ తెలంగాణ రాష్ట్రాలు ఉల్లంఘించడంపై కృష్ణా బోర్డు ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండు రాష్ట్రాలపై చర్యలకు ఉపక్రమించింది. ఉమ్మడి ప్రాజెక్టుల్లో పోటీ పడి విద్యుదుత్పత్తి చేస్తూ జలాశయాలను ఖాళీ చేస్తారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేసింది. రెండు రాష్ట్రాల నీటి పారుదల అధికారులతో మళ్లీ రిజర్వాయర్ నిర్వహణ కమిటీ (ఆర్ఎంసీ) సమావేశం నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ ద్వారా శుక్రవారం ఈ సమావేశం నిర్వహిస్తామని బోర్డు సభ్యులు ఆర్ఎన్ శంఖ్వా ఇరు రాష్ట్రాలకు లేఖ రాయగా.. ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తితో వాయిదా వేశారు. ఈ నెల 25 తర్వాత సమావేశం నిర్వహించాలని నిర్ణయించారు.

**ఏడాది తర్వాత ఆర్ఎంసీ సమావేశం**

శ్రీశైలం, నాగార్జున సాగర్ జలాశయాల్లో నీటి నిల్వలపై సరైన పర్యవేక్షణ,

(మిగతా 2వ పేజీలో)

## జైలుకెళ్లేందుకు నేను సిద్ధం



అక్కడ యోగా.. బయటకొచ్చి పాదయాత్ర చేస్తా

ఫార్ములా-ఈలో ఎలాంటి తప్పూ చేయలేదు

విచారణకు గవర్నర్ అనుమతిస్తే స్వాగతిస్తా

**చంద్రబాబు కలను మేం నెరవేర్చాం.. రేసు రద్దు చేసిన రేవంత్‌పైనే కేసు పెట్టాలి:కేటీఆర్**

హైదరాబాద్, నవంబరు 7 : ఫార్ములా-ఈ కారు రేసులకు సంబంధించి నిధుల విడుదలలో ఏ తప్పూ జరగలేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అయినా తనను జైల్లో పెట్టి సీఎం రేవంత్‌పైశాచికానందం పొందాలనుకుంటే అందుకు సిద్ధమని ప్రకటించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. "జైల్లో ఉంటే ఏమవుతుంది? అక్కడ యోగా చేసి బయటకు వస్తా. తర్వాత పాదయాత్ర చేపడతా" అన్నారు. హైదరాబాద్‌లో ఫార్ములా-1 రేస్ కోసం 2003లోనే అప్పటి సీఎం చంద్రబాబు ప్రయత్నించారని గుర్తు చేశారు. సంస్థ సీఈఓను కూడా కలిశారని చెప్పారు. గోపన్‌పల్లి దగ్గర భూమి సైతం కేటాయించారని ప్రస్తావించారు. తాము అధికారంలోకి వచ్చాక ఫార్ములా వన్ రేసింగ్ కోసం ప్రయత్నించానని, సాధ్యపడలేదని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించినట్లుగా ఉంటుందని కష్టపడి ఫార్ములా-ఈ రేసింగ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. 2024లో మరోసారి ఇదే ఈవెంట్ నిర్వహించడానికి ఫార్ములా-ఈ నిర్వహణ సంస్థ, జీహెచ్ఎంసీ, గ్రీన్‌కోల మధ్య త్రైపాక్షిక ఒప్పందం జరిగిందని వివరించారు. గ్రీన్‌కో సంస్థ మధ్యలో తప్పుకోవడంతో కార్యక్రమం నిలిచి పోకూడదనే ఉద్దేశంతో హెచ్ఎండీఏ ద్వారా అడ్వాన్సు చెల్లించి, తర్వాత స్పాన్సర్లను వెతుక్కుందామని కార్యదర్శికి తానే చెప్పానన్నారు. దీనికి సంబంధించి రూ.55 కోట్లు అడ్వాన్సు కట్టేందుకు అరవింద్ కుమార్ ఫైలు పంపితే పురపాలక మంత్రిగా సంతకం చేశానని వెల్లడించారు. కాంగ్రెస్

(మిగతా 2వ పేజీలో)



## త్వరలో ఆటమ్ బాంబ్ పేలబోతుంది

::: మంత్రి పొంగులేటి




## నేడు సీఎం రేవంత్ మూసీ పునరుజ్జీవ యాత్ర

హెలికాప్టర్ ద్వారా యాదాద్రి చేరుకోనున్న సీఎం

లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకోనున్న రేవంత్ రెడ్డి

సంగెం నుంచి భీమలింగం వరకు సంకల్ప యాత్ర చేయనున్న సీఎం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్రను చేపట్టనున్నారు. రేపు ఉదయం 9 గంటలకు హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా యాదాద్రి చేరుకుంటారు. రేపు (నవంబరు 8) తన పుట్టినరోజు సందర్భంగా యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుంటారు. ఆ తర్వాత ఆలయ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు. సమీక్ష అనంతరం సంగెం నుంచి మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్రను చేపడతారు. సంగెం నుంచి భీమలింగం వరకు దాదాపు రెండున్నర కిలోమీటర్లు పాదయాత్ర చేస్తారు. పాదయాత్రలో భాగంగా మూసీ పునరుజ్జీవ సంకల్ప రథంపై నుంచి సీఎం ప్రసంగిస్తారు.



## సోషల్ సైకోలపై ఏంచేద్దాం?

సోషల్ పోస్టుల కట్టడిపై బాబు, పవన్ చర్చ

కలిసి భోజనం.. గంటపాటు సంభాషణ

మహిళలపై పోస్టులు పెడితే.. సప్తసముద్రాల ఆవల ఉన్నా వదలం ప్రత్యేక చట్టం తెస్తాం..

నేరస్థులు భయపడిచచ్చేలా చేస్తాం: హెూంమంత్రి అనిత

## మూసీ ప్రక్షాళన జరగాలి... హైదరాబాద్‌కు నీరు ఇవ్వాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మూసీ నదికి రిటైనింగ్ వాల్ కట్టాలన్న కిషన్‌రెడ్డి

కానీ ఇళ్లను కూల్చివేస్తే ఊరుకునేది లేదని హెచ్చరిక

కులగణనకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టీకరణ

మూసీ ప్రక్షాళనపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. మూసీ ప్రక్షాళన జరగాల్సిందేనని... హైదరాబాద్‌కు నీరు ఇవ్వాల్సిందేనని అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడారు. మూసీ నదికి కృష్ణా, గోదావరి నది నీటిని తీసుకువచ్చినా తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. మూసీ నదికి రిటైనింగ్ వాల్ కట్టాలని, నగరంలో డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు. కానీ మూసీ పరీవాహక ప్రాంతంలో ఒక్క ఇంటిని కూల్చినా తాము ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఇళ్లు కూలగొట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తామంటే ఎలా? అని ప్రశ్నించారు. మూసీ పరీవాహక ప్రాంతంలో ఉండేందుకు తాము సిద్ధమన్నారు. అక్కడే బస చేస్తాం... అక్కడే ఓరోజు నిద్ర చేస్తాం... అక్కడే తింటామని కిషన్ రెడ్డి అన్నారు. మూసీ పరీవాహక ప్రాంతంలో రేవంత్ రెడ్డి పర్యటించడాన్ని ఆయన స్వాగతించారు. కులగణనకు కూడా తాము వ్యతిరేకం కాదని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తన డీఎన్ఏ ఏమిటో రాష్ట్ర ప్రజలకు తెలుసని... ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. త్వరలో ఎమ్మెల్సీ అభ్యర్థులను ప్రకటిస్తామని కిషన్ రెడ్డి వెల్లడించారు. గెలుపు కోణంలోనే

(మిగతా 2వ పేజీలో)






## త్వరలో ఉగ్రవాద వ్యతిరేక విధానం


ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి పటిష్టమైన వ్యూహం

కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి

## అర్హతా ప్రమాణాలను మధ్యలో మార్చలేరు

ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియపై సుప్రీంకోర్టు తీర్పు

ముందుగా చెప్పకుండా రూల్స్ మార్చడానికి వీల్లేదన్న ధర్మాసనం



# ప్రభుత్వ నర్సులతోనే కేజీహెచ్‌కు గౌరవం

## వారి సమస్యలను పరిష్కరించేందుకు సిద్ధం

## ప్రభుత్వ నర్సుల సంఘం సర్వసభ్య సమావేశంలో కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్



విశాఖపట్నం వార్త మిర్రర్ : ప్రభుత్వ నర్సుల సేవల కారణంగానే కేజీహెచ్‌కు గౌరవం పెరుగుతోందని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్ అన్నారు. జిల్లా ప్రభుత్వ నర్సుల సంఘం ఎన్నికల తర్వాత మొదటి సర్వ సభ్య సమావేశం గురువారం ఆంధ్రా వైద్య కళాశాల సమావేశపు మందిరంలో జిల్లా అధ్యక్షురాలు గంగా భవానీ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నర్సుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు తాము సిద్దంగా ఉన్నామని, ఎలాంటి సమస్య అయినా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. గత ఆరేళ్లుగా గుర్తింపు నర్సింగ్ అసోసియేషన్ లేకపోవడం వల్ల అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయని, ఇప్పుడు నూతన కార్యవర్గం అలాంటి సమస్యలన్నింటినీ అధిగమించగలదన్న నమ్మకం ఉందన్నారు. ఆంధ్రా వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బుచ్చిరాజు మాట్లాడుతూ కేజీహెచ్ అంటేనే నర్సింగ్ సేవలు అందరికీ గుర్తుకొస్తాయని పేర్కొన్నారు. జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షుడు కే. ఈశ్వరరావు మాట్లాడుతూ నర్సుల సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే జేఏసీలో చర్చించి వాటి పరిష్కారానికి ప్రభుత్వంతో చర్చించే అవకాశం ఉందని అందుకు తగ్గ ప్రణాళికలు వేస్తానన్నారు. ప్రభుత్వ నర్సుల సంఘం జిల్లా అధ్యక్షురాలు గంగా భవానీ మాట్లాడుతూ తమ పానెల్‌ను విశ్వసించి భారీ మెజార్టీని కట్టబెట్టిన నర్సులందరికీ కృతజ్ఞతలు చెప్పారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రభుత్వ నర్సులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే కేజీహెచ్‌లోని స్కూల్ ఆఫ్ నర్సింగ్ భవన పునర్నిర్మాణానికి పూర్వ విద్యార్థులుగా తమ వంతు ఆర్థిక సాయం అందించేందుకు సహకరిస్తామని హామీనిచ్చారు. మాజీ అధ్యక్షురాలు భూతం భాగ్యలక్ష్మి మాట్లాడుతూ క్లిష్ట సమస్యలు తలెత్తినప్పుడు రిటైర్డ్ అయిన సీనియర్ నర్సుల సేవలను వినియోగించుకోవాలని అందుకు తాము సలహాలు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ప్రభుత్వ నర్సుల సంఘం జిల్లా కార్యదర్శి జీవీఎస్ వరలక్ష్మి మాట్లాడుతూ ఎన్నికల తర్వాత జిల్లాలోని ప్రభుత్వ నర్సులను, అధికారులను, సభ్యులను సమీకరించి వారందరికీ కృతజ్ఞతలు చెప్పుకోవడం బాధ్యతగా తమ సంఘం భావిస్తోందని, ఈ సమావేశానికి హాజరైన సభ్యులందరికీ అభినందనలు చెప్పారు. ఈ సమావేశంలో నర్సింగ్ సూపరింటెండెంట్ పద్మావతి, ఎన్జీవో సంఘం జిల్లా కార్యదర్శి రవి శంకర్, నగర అధ్యక్షుడు నారాయణరావు, ల్యాబ్ టెక్నీషియన్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజశేఖర్, మెడికల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. అప్పారావు, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ, ట్రైబల్ ఆరోగ్య కేంద్రాల ప్రభుత్వ నర్సులు, కాంట్రాక్టు ఉద్యోగులు సంఘం నేతలు, నర్సింగ్ అసోసియేషన్ మాజీ ప్రతినిధులు, జిల్లా ప్రభుత్వ నర్సుల సంఘం ఉపాధ్యక్షురాలు ఇందిర, కోశాధికారి వంశీ, కార్యవర్గ సభ్యులు గౌరి, లిల్లీ గ్రేస్, పద్మజ, వినీల తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్, కిషన్ రెడ్డిలు కులగణనపై ఎందుకు నోరు మెదపడం లేదు!

**కుల గణన కు బీసీలు అందరూ సహకరించాలి.**

**కులగణన దేశానికే రోల్ మోడల్ -జాజుల శ్రీనివాస్ గౌడ్.**

**కుల గణనలో టిఆర్ఎస్, బిజెపి పార్టీల వైఖరి ఏమిటి**

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్**



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 07 : కుల గణన దేశానికే రోల్ మోడల్ కావాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో గల ప్రతిభ ఒకేషనల్ కళాశాలలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 6 నుండి నిర్వహిస్తున్న కుల గణన సర్వేను స్వాగతిస్తున్నామని తెలిపారు. కులగణలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఒక కోటి 17 లక్షల పైచిలుకు కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. కులాల వారిగా డేటా లేకపోతే బీసీలకు కోటా దక్కదని తెలిపారు. బీసీ కుల గణన జరగకుండా బిజెపి నాయకులు కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసిఆర్, బిజెపి పార్టీ నాయకులు కిషన్ రెడ్డి కుల గణన వారి వైఖరి ఏమిటో తెలపడం లేదు.. మీరు నోరు మెదిపి మీ వైఖరి ఏంటో స్పష్టంగా చెప్పండి అని ప్రశ్నించారు. డీకే అరుణ, రాజాసింగ్, బండి సంజయ్, ఏలేటి మహేశ్వర్ రెడ్డి లాంటివారు కులగల దేనికోసమని అడుగుతున్నారు? వారికి తెలియదా కులగన దేనికోసమని వారికి తెలియదా? పూటకు పార్టీ మార్చే మహేశ్వర్ రెడ్డి కులగనుల గురించి మాట్లాడితే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉన్నాయని అన్నారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు కులగలపై వారి వైఖరిని తెలియజేయాలని కోరారు. లేనిపక్షంలో ఎలక్షన్ సమయంలో ప్రజలే మీకు తగిన బుద్ధి చెప్తారని అన్నారు. నాటి అద్వానీ మండల కమిషన్కు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తు చేశారు. బీసీలకు రాజకీయంగా చైతన్యం ఉంది అని అన్నారు. సమగ్ర కుటుంబ సర్వేలు 2014లో నిర్వహించారని, 10 సంవత్సరాలు పూర్తయిందని అప్పటి జనాభా 132 కోట్లు ఉందని, 2024 లో 142 కోట్ల జనాభా అయిందని తెలిపారు. బీసీ కులాలపై కొంతమంది నాయకులు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇలాంటి కుట్రలకు కేంద్ర రాష్ట్ర పార్టీలు బాధ్యత వహించాలని హెచ్చరించారు. అన్ని పార్టీలకు బీసీల 60 శాతం మద్దతు అవసరం ఉందని తెలిపారు. అలాంటప్పుడు బీసీలకు మీ మద్దతు ఉందా లేదా తెలపాలని కోరారు. కులగణన బీసీ ఆకాంక్షని తెలిపారు. కొంతమంది వ్యక్తులు బీసీల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా వారు బీసీలపై కుట్రలు మానకపోతే తగిన సమయంలో బుద్ధి చెప్పక తప్పదని అన్నారు. కులగనలకు కాంగ్రెస్ పార్టీ టోల్ ఫ్రీ నెంబర్ను ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల పైన ఒక నోడల్ ఆఫీసర్ ని నియమించి ముఖ్యమంత్రి, సి ఎస్ లాంటి అధికారులు ఎప్పటికప్పుడు సమాచారాన్ని తీసుకొని సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమగ్ర సమగ్ర కులగణన సర్వేకు బీసీలు అందరూ సహకరించాలని కోరారు . ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మాజీ ఎంపీపీ బొంగు జంగయ్య గౌడ్, బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గం అధ్యక్షులు వీరమల్ల కార్తీక్ గౌడ్, బీసీ యువజన సంఘం జిల్లా కార్యదర్శి సిలివేరు శ్రీనివాస్, వెంకటేశం, సతీష్ నరేష్ భరత్ సాయి నవీన్ పవన్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు .

# ట్రంప్‌కు 50.8 శాతం, హారిస్‌కు 47.5 శాతం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజేతగా నిలిచిన రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తన మెజారిటీని మరింతగా పెంచుకునే దిశగా సాగుతున్నారు. విజయానికి 270 ఎలక్టోరల్ ఓట్లు అవసరం కాగా ఆయనకు ఇప్పటికే 295 ఓట్లు సాధించారు. ఆయన ప్రత్యర్థి, డెమొక్రాట్ అభ్యర్థి కమలా హారిస్ 226 ఓట్లు సాధించారు. మొత్తం 50 రాష్ట్రాల్లోనూ ఇంకా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతూనే ఉన్నా 48 రాష్ట్రాల్లో ఇప్పటికే ఫలితం తేలింది. అరిజోనా, నెవడాల్లో మాత్రమే తేలాల్సి ఉంది. ఆ రెండు రాష్ట్రాల్లో కూడా ట్రంపే ఆధిక్యంలో కొనసాగుతున్నారు. వాటిలోని 17 ఎలక్టోరల్ ఓట్లు కూడా ఆయన ఖాతాలోనే పడితే ఆయన మొత్తం 312 ఓట్లు సాధిస్తారు. ఇది 2016లో తొలిసారి అధ్యక్షునిగా నెగ్గినప్పుడు సాధించిన ఓట్ల కంటే (304) అధికం. ట్రంప్‌కు ఇప్పటిదాకా 50.8 శాతం, హారిస్‌కు 47.5 శాతం ఓట్లొచ్చాయి. ఆయన 7,27,34,149 ఓట్లు, హారిస్ 6,80,49,758 ఓట్లు సాధించారు. అధ్యక్షునితో పాటు కాంగ్రెస్‌కు కూడా ఎన్నికలు జరిగాయి. సెనేట్‌లోని 100 స్థానాల్లో 34 సీట్లకు, ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలకు పోలింగ్ జరిగింది. వీటితో పాటు 11 రాష్ట్రాల గవర్నర్ పదవులకు, పలు రాష్ట్రాల అసెంబ్లీలకు, స్థానిక సంస్థలకు కూడా ఎన్నికలు జరిగాయి. బిల్లుల ఆమోదంలో అత్యంత కీలక పాత్ర పోషించే సెనేట్‌లో నాలుగేళ్ల అనంతరం రిపబ్లికన్లు మెజారిటీ సాధించారు. ఇప్పటిదాకా వెల్లడైన ఫలితాల్లో వారి స్థానాల సంఖ్య మెజారిటీ మార్కును దాటి 52కు చేరింది. డెమొక్రాట్లకు 45 స్థానాలకు పరిమితమయ్యారు. డెమొక్రాట్లు ఇప్పటికే 3 సీట్లను రిపబ్లికన్లకు కోల్పోయారు. ప్రతినిధుల సభలో కూడా రిపబ్లికన్ల హవాయే సాగుతోంది. మెజారిటీకి 218 సీట్లు కావాల్సి ఉండగా వారికిప్పటికే 206 సీట్లు దక్కాయి. డెమొక్రాట్లు 192 సీట్లే గెలుచుకున్నారు. వారిప్పటికే 4 సీట్లను రిపబ్లికన్లకు కోల్పోయారు. మరో 37 స్థానాల్లో ఫలితాలు రావాల్సి ఉంది.

# పల్లెల్లో ఇళ్లలోనే లింగనిర్ధారణ పరీక్షలు

‘మహబూబాబాద్ జిల్లా కురవి మండల కేంద్రానికి చెందిన దంపతులు ఖమ్మంలోని ఓ ఆస్పత్రిలో మొదటగా లింగనిర్ధారణ పరీక్షలు చేసేవారు. ఆపై కురవిలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. అప్పటికే ఆ ఆస్పత్రి యజమానిపై లింగనిర్ధారణ, అబార్షన్లు చేస్తున్నారని కేసు నమోదైంది. అయితే ఆస్పత్రి యజమాని, ఆ దంపతులు కలిసి ల్యాప్‌టాప్ సైజులో ఉన్న స్కానింగ్ మెషిన్ కొనుగోలు చేశారు. టెక్నికల్ పరిజ్ఞానం తెలిసిన ఖమ్మం పట్టణానికి చెందిన ఆర్ఎంపీతో కలిసి గిరిజన తండాలు, పల్లెల్లో స్కానింగ్ చేయడం, ఆడపిల్ల అని తేలితే అక్కడే అబార్షన్లు చేసి ఒక్కొక్కరి నుంచి రూ.10 వేల నుంచి రూ.30 వేల వరకు వసూళ్లు చేశారు. ఈ విషయం పసిగట్టిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. మొబైల్ స్కానింగ్, అబార్షన్ వ్యవహారాన్ని బట్టబయలు చేసి సదరు వ్యక్తులపై కేసు నమోదు చేసి కురవి పోలీసులకు అప్పగించారు’ కామారెడ్డి జిల్లా రాజంపేటకు చెందిన ఒక ముఠా స్కానింగ్ మెషిన్‌ను ఓ గర్భిణి ఇంటికి తీసుకెళ్లి పరీక్షలు చేస్తుండగా ఇటీవల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఆ కేసులో నలుగురిని అరెస్టు చేశారు. వీరు కొంత కాలంగా మొబైల్ స్కానింగ్ యూనిట్‌ను నిర్వహిస్తున్నారు. ఎన్ని పరీక్షలు, నిర్ధారణలు చేశారన్న విషయంపై విచారణ కొనసాగుతోంది. మహబూబాబాద్: ఇప్పటి వరకు కడుపులో ఉన్న బిడ్డ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు ప్రత్యేకంగా స్కానింగ్ సెంటర్‌కు వెళ్లి.. నిబంధనల మేరకు పరీక్షలు చేయించుకునేవారు. కానీ ఇప్పుడు కొనిచోట్ల పరిస్థితులు వేరుగా ఉన్నాయి. కొత్తగా వచ్చిన మొబైల్ స్కానింగ్ మెషిన్లు.. అదీ కూడా ల్యాప్‌టాప్ అంత సైజులో ఉన్నవి మార్కెట్‌లోకి రావడంతో అక్రమార్కుల పని సులువైంది. నాలుగైదు కేసులు ఉంటే.. లేదా చుట్టూ పక్కల తండాల్లోని గర్భిణులను ఒకచోటకు రమ్మని చెబుతున్నారు. బ్యాగుల్లో మెషిన్లు పెట్టుకెళ్లి అక్కడే పరీక్షలు చేసి ఆడ, మగ శిశువు అని నిర్ధారిస్తున్నారు. పరీక్షలకు ఒక్కొక్కరి నుంచి రూ.5వేలకు పైగా తీసుకుంటున్నట్టు సమాచారం. పరీక్ష తర్వాత మగశిశువు అయితే ఆ గర్భిణిని ఇంటికి పంపించడం.. ఆడశిశువు అయితే అక్కడే అబార్షన్లు కూడా చేస్తున్నట్టు తెలిసింది. ఇలా



చేయడంతో పలువురు మహిళలు ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లడం, పెద్ద ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకొని బతికి బయటపడిన సంఘటనలు ఉన్నాయని గిరిజనులు చెబుతున్నారు. మొబైల్ స్కానింగ్ పరికరాలతో లింగనిర్ధారణ చేసి ఆడశిశువును చంపేస్తున్న సంఘటనలు ఇటీవల కాలంలో వెలుగులోకి వస్తున్నాయి. మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండలంలో మొబైల్ స్కానింగ్‌తో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తుంటే పట్టుకున్నారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండల కేంద్రంలో బీడీ ఖారా?నా ముసుగులో లింగనిర్ధారణ పరీక్షలు చేస్తూ పట్టుపడ్డారు. ములుగు జిల్లా మంగపేట మండలంలో, సిద్దిపేట జిల్లా అక్కన్నపేట, ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో గర్భవిచ్ఛిత్తి కేసులు బయటపడ్డాయి. అబార్షన్ సమయంలో మహిళలు చనిపోవడం, లేదా ప్రాణాపాయస్థితికి వస్తే కానీ బయటకు రావడం లేదు.

# జైలుకెళ్లేందుకు నేను సిద్ధం

అధికారం చేపట్టాక సీఎం రేవంత్‌రెడ్డి ఫార్ములా–ఈ ఈవెంట్‌ను రద్దు చేసిందని, దాంతో అడ్వాన్సుగా ఇచ్చిన రూ.55 కోట్లు బూడిదలో పోసిన పన్నీరు అయ్యిందని కేటీఆర్ వ్యాఖ్యానించారు. తొలుత చేపట్టిన ఫార్ములా–ఈ రేసుతో హైదరాబాద్‌కు ప్రపంచఖ్యాతి లభించిందని చెప్పారు. రాష్ట్రంలో ఈ–కార్ల తయారీ పరిశ్రమలు పెట్టుబడి వచ్చేందుకు మార్గం సుగమమైందన్నారు. తాము చంద్రబాబు కలను సాకారం చేస్తే రేవంత్‌రెడ్డి మాత్రం తన గురువు ఆశయానికి గండికొట్టారని విమర్శించారు. రేవంత్ తప్పుచేసి తనను దోషిగా నిలబెట్టేయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఫార్ములా–ఈ వ్యవహారంలో ఎలాంటి తప్పు జరగలేదని, హెచ్ఎండీఏకు స్వయం ప్రతిపత్తి ఉంటుంది కాబట్టి కేబినెట్‌లో ప్రతిపాదించకుండానే నిధులు వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. హెచ్ఎండీఏ సంస్థ ఛైర్మన్‌గా అప్పటి సీఎం కేసీఆర్, వైస్ ఛైర్మన్‌గా తాను ప్రతిపాదించి.. ఆ సంస్థ కార్యదర్శి, హెచ్ఎండీఏ కమిషనర్‌గా ఉన్న అరవింద్ కుమార్ ద్వారా ఆ నిధులను అడ్వాన్సుగా చెల్లించినట్లు కేటీఆర్ వివరించారు. తనపై కేసు పెట్టినా, న్యాయస్థానం ముందుకు తీసుకెళ్లినా జరిగిన వాస్తవాన్ని వెల్లడిస్తానని, ఇందులో తనకు వచ్చిందేమీ లేదని వ్యాఖ్యానించారు. ఈ అంశంలో గవర్నర్ తన విచక్షణాధికారంతో తనపై విచారణకు అనుమతిస్తే స్వాగతిస్తానన్నారు. ఏసీబీ నుంచి ఎలాంటి నోటీసూ రాలేదని, ఉచ్చు బిగుస్తోంది... కేసు అంటూ మీడియాలో మాత్రమే హడావిడి నడుస్తోందని వ్యాఖ్యానించారు.

**బీఆర్ఎస్‌ను దెబ్బ తీయాలని**

రాష్ట్రంలో బీఆర్ఎసను ఖతం చేయాలని కాంగ్రెస్,. బీజేపీలు కుట్ర పన్నుతున్నాయని కేటీఆర్ ఆరోపించారు రెండు పార్టీల కుమ్మక్కు వ్యవహారం రాజ్‌భవన్ భేటీ ద్వారా బయటపడిందన్నారు. గవర్నర్ ద్వారా తనను ఇబ్బంది పెట్టే యత్నం చేస్తున్నారని, రేవంత్ ఉడత ఊపులకు తాను భయపడేది లేదని చెప్పారు. “హైదరాబాద్ ఇమేజ్‌ను పెంచినందుకు నాపై కేసుపెడతావా? విశ్వనగరం బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బ తీస్తున్నావు. ఇష్టం వచ్చిన కేసు పెట్టుకో. టార్గెట్ కేటీఆర్ అని కాకుండా ప్రజా సమస్యల పరిష్కారాన్ని టార్గెట్‌గా చేసుకొని పనిచేస్తే మంచిది” అన్నారు. రేసును రద్దు చేసినందుకు రేవంత్‌రెడ్డి, సంబంధిత శాఖలపై కేసు పెట్టాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.


# త్వరలో ఆటమ్ బాంబ్ పేలబోతుంది: మంత్రి పొంగులేటి

వరంగల్: నాటు బాంబు.. లక్ష్మిబాంబు కాదు.. త్వరలో ఆటమ్ బాంబ్ పేలబోతుందంటూ మరోసారి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం వర్ధన్నపేట సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తప్పు చేసిన వారిని చట్టం వదిలిపెట్టదన్నారు. తప్పు చేయకపోతే ఉలికిపాటు ఎందుకు?. రూ.55 కోట్లు ఎక్కడికి వెళ్లాయో బయటపడతాయటూ వ్యాఖ్యానించారు. గుమ్మడికాయ దొంగ ఎవరు అంటే భుజాలు తరుముకుంటున్నారంటూ ఎద్దేవా చేశారు. “మీ ఆస్తులు పెంచుకోవడం కోసం పేదల సొమ్ము విదేశాలకు పంచిన వారిని చట్టం వదలదు. చట్టం తనపని తాను చేసుకుంటది.. పేదలను మరిచిపోయిన మీరు అధికార దాహంతో ఎలాంటి కుట్రలు చేస్తున్నారో ప్రజలు గమనిస్తున్నారు. ప్రజాక్షేత్రంలో తప్పకుండా దోషులుగా నిలబడాల్సిందే. కారుకూతలు కూస్తున్న నేతలు ఏ టైర్ కింద తలపెడతారు” అంటూ పొంగులేటి ధ్వజమెత్తారు.

# త్వరలో ఉగ్రవాద వ్యతిరేక విధానం

## ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి పటిష్టమైన వ్యూహం

## కేంద్ర హొంశాఖ మంత్రి అమిత్ షా వెల్లడి



న్యూఢిల్లీ: ఉగ్రవాదులను ఏరిపారేయడంతోపాటు వారి నెట్‌వర్క్‌ను పూర్తిగా ధ్వంసం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర హొంశాఖ మంత్రి అమిత్ షా చెప్పారు. త్వరలో జాతీయ స్థాయిలో ఉగ్రవాద వ్యతిరేక విధానం తీసుకురాబోతున్నట్లు ప్రకటించారు. ఉగ్రవాదాన్ని అంతం చేయడానికి పటిష్టమైన వ్యూహంతో ప్రభుత్వం ముందుకెళ్తోందని అన్నారు. ఉగ్రవాద నియంత్రణపై గురువారం ఢిల్లీలో జరిగిన సదస్సులో అమిత్ షా మాట్లాడారు. రాష్ట్రాల డీజీపీలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రతా, నిఘా సంస్థల అధినేతలు పాల్గొన్నారు. శాంతి భద్రతలు రాష్ట్రాల పరిధిలోని అంశమే అయినప్పటికీ, రాష్ట్రాలు భౌతికమైన సరిహద్దులు కలిగి ఉన్నప్పటికీ, రాజ్యాంగపరంగా కొన్ని పరిమితులు ఉన్నప్పటికీ.. ఉగ్రవాదానికి అలాంటి సరిహద్దులు, పరిమితులు ఉండవని అమిత్ షా గుర్తుచేశారు. అందుకే ఉగ్రవాదాన్ని నిర్మూలించడానికి అన్ని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి వ్యూహాలు, నిఘా సమాచారాన్ని పంచుకోవడం, పరస్పర సమన్వయం వంటి చర్యలు అవసరమని సూచించారు. రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల కోసం మోడల్ ఉగ్రవాద వ్యతిరేక స్క్వాడ్ (ఏటీఎస్), మోడల్ ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ (ఎస్టీఎఫ్) తీసుకు రావాలని యోచిస్తు న్నట్లు వెల్లడించారు. ఉగ్రవాదాన్ని ఎదిరించడానికి ఇవి ఉమ్మడి వేదికలుగా ఉపయోగపడతాయని పేర్కొ న్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు రానున్న యాంటీ%–%టెర్రరిజం పాలసీ, స్ట్రాటజీలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భద్రతా సిబ్బంది, పోలీసుల పాత్ర అత్యంత కీలకమని ఉద్ఘాటించారు. ఉగ్రవాద వ్యతిరేక చర్యల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరారు.

# సోషల్ సైకోలపై ఏంచేద్దాం?

చేయాలని సీఎం కోరారు. రాష్ట్రంలో కొత్తగా కొన్ని పాలసీలను తీసుకురావాలని, కొత్త టెక్నాలజీలను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరముందని, ఎలాంటి పాలసీలు తీసుకురావాలన్న విషయంపై మీరు కూడా ఆలోచించండంటూ పవన్‌కు సూచించారు. నామినేటెడ్ పోస్టుల విషయంపై కూడా కొంతసేపు ఇద్దరి మధ్య సంభాషణ సాగింది. నామినేటెడ్ పోస్టులను త్వరలో భర్తీ చేయనున్న నేప?థ్యంలో... వాటిలో ఏ పోస్టులు కావాలో చెప్పాలని, ఎవరికి ఇవ్వాలో పేర్లు కూడా సూచించాలని సీఎం ....పవన్‌తో అన్నట్లు సమాచారం. దీనిపై పార్టీ నేతలతో చర్చించి జాబితా ఇస్తామని పవన్ తెలిపినట్లు తెలిసింది.

## మూసీ ప్రక్షాళన జరగాలి...

## హైదరాబాద్‌కు నీరు ఇవ్వాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

అభ్యర్థుల ఎంపిక ఉంటుందని స్పష్టం చేశారు. త్వరలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో బీజేపీ బృందాలు పర్యటిస్తాయన్నారు. బీజేపీ లేకుండా తెలంగాణలో రాజకీయాలు లేవని వ్యాఖ్యానించారు. ఫ్లైఓవర్లు, ఇతర అంశాలపై త్వరలో సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాస్తానన్నారు.




## రైతు బంధు రాలేదు. నువ్వు రాకుండా పర్లేదు.

## మూసితో మురిపించకు.! రుణమాఫీతో కరుణించు

### యాదాద్రి వలిగొండ సీఎం పర్యటనపై రైతుల వినూతన ప్రదర్శన

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నేడు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి, వలిగొండ మండలంలో భీమలింగం కాల్వ వద్ద పాదయాత్ర చేపట్టే కార్యక్రమానికి వస్తున్న నేపథ్యంలో జిల్లాలో రైతుల వినూత్న నిరసనలు చేపట్టారు రైతు బంధు రాలేదు.! నువ్వు రాకున్నా పర్లేదు.! మూసితో మురిపించకు..! రుణమాఫీతో కరుణించు. అనే నినాదాలతో ప్లే కార్డ్స్ పట్టుకొని రైతులు నిరసన తెలుపుతున్నారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన రైతుల నిరసన సెగలు తాకేటట్లు ఉన్నట్టు తెలుస్తుంది



## శబరిమల అయ్యప్ప భక్తులకు

## ట్రావెన్ కోర్? దేవస్వమ్ బోర్డు కీలక సూచన

### - ఇరుముడికట్టులో కర్పూరం, అగరబత్తీలు, రోజ్?వాటర్ తీసుకురావొద్దని విజ్ఞప్తి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) శబరిమల అయ్యప్ప భక్తులకు ట్రావెన్?కోర్ దేవస్వమ్ బోర్డు కీలక సూచనలు చేసింది. ఇరుముడికట్టులో కర్పూరం, అగరబత్తీలు, రోజ్?వాటర్ తీసుకురావొద్దని కోరింది. ఈ మేరకు ట్రావెన్ కోర్ దేవస్వం బోర్డు అధ్యక్షుడు పీఎస్ ప్రశాంత్ తెలిపారు. త్వరలో ఈ విషయంపై సర్క్యులర్ జారీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అలాగే కొచ్చి, మలబార్ దేవస్వం బోర్డు సహా కేరళలోని ఇతర ఆలయ పాలక మండళ్లకు, ఇతర రాష్ట్రాల గురుస్వాములకు లేఖ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలు! కర్పూరం, అగరబత్తీలు పూజా సామగ్రి అయినప్పటికీ, వీటి కారణంగా అగ్ని ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని ట్రావెన్?కోర్ దేవస్వామ్ బోర్డు భావిస్తోంది. ఈ నేపథ్యంలో సన్నిదానంలో అగరబత్తీలు, కర్పూరం కాల్చడానికి అనుమతి లేదు. దీంతో ఇరుముడికట్టులో భక్తులు తీసుకొచ్చే సరకుల్లో ఎక్కువ భాగం వృథాగా ఉండిపోతున్నాయి. వీటిని పండితతవళంలోని దహనశాలకు తీసుకెళ్లి కాల్చుతున్నారు. ఈ పరిస్థితిని నివారించేందుకే దేవస్వమ్ బోర్డు ఈ కొత్త ప్రతిపాదన చేసినట్లు తెలుస్తోంది.



### నేడు యాదగిరిగుట్టకు కుటుంబ సమేతంగా సీఎం రేవంత్ రెడ్డి రాక

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నేడు కుటుంబ సమేతంగా ఉదయం 8:45 నిమిషాలకు శ్రీ యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు అనంతరం (వైటీడిఏ) అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తారు అనంతరం వలిగొండ మండలం సంగేమ్ భీమలింగం కాల్వ వద్ద పాదయాత్ర చేపట్టి రైతులను సమస్యలు అడిగి తెలుసుకుంటారు



## సమస్యాత్మిక ప్రాంతాల సిబ్బంది

## ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం

## - మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి: కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపిఎస్ బీబీనగర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

# ఆర్టీసీ కార్మికోద్యమంపై ఆంక్షలు ఎత్తివేయాలి

### ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలి

### ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ నల్లగొండ డిపో గౌరవ అధ్యక్షులు దండంపల్లి సత్తయ్య




నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి.

ఆర్టీసిలో యూనియన్లపై వున్న ఆంక్షలను ఎత్తివేయాలని, ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని, ఆర్టీసి నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించి, అసెంబ్లీ ఎన్నికల సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు నల్గొండ జిల్లా సహాయ కార్యదర్శి, టిఎస్ ఆర్టీసి స్టాఫ్ %ం% వర్కర్స్ ఫెడరేషన్ నలగొండ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. గురువారం ఆర్టీసీ స్టాఫ్ %ం% వర్కర్స్ ఫెడరేషన్ నలగొండ రీజియన్ కమిటీ సమావేశం రీజియన్ అధ్యక్షులు కందుల నరసింహ అధ్యక్షతన జరిగింది. .ఈసమావేశం లో అనేక అంశాలపై తీర్మానాలను అమోదించారు.ఈ సమావేశం లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పాల్గొని రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, జరుగుతున్న కార్మిక ఆందోళనలు గురించి వివరించారు. గత ప్రభుత్వం పై ఉన్న అసంతృప్తిని ఉపయోగించుకొని 2023 డిశంబర్ లో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిందని,ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను 11 నెలలు గడచినా నెరవేర్చలేదు. కనీసం అటువంటి ప్రయత్నం చేసినట్లు కూడా కనపడటంలేదని తీర్మాణం లో తెలిపారు. యూనియన్ కార్యకలాపాలను అనుమతిస్తాము అన్న హామీని పక్కనపెట్టేశారు. ఎ గత ప్రభుత్వం నియమించిన ఎంప్లాయీ వెల్ఫేర్ బోర్డులను కొత్తవారితో నింపాలని ఆర్టీసిని ఆదేశించి, పాత ప్రభుత్వ విధానాలనే అమలు చేస్తామన్న సంకేతం పంపారని, ఇది సరైంది కాదని అన్నారు . ఆర్టీసి కార్మికుల సమస్యలు పరిష్కారం కావాలంటే ఆర్టీసిలో ప్రజాతంత్ర హక్కుల పునరుద్ధరణ కీలకమైన అంశం. గత బిఆర్ఎస్ ప్రభుత్వం భారత రాజ్యాంగం కల్పించిన ప్రాధమిక హక్కులను తుంగలో తొక్కారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో ప్రయాణం చేస్తున్నట్లు భావించాల్సి వస్తున్నది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 16, 19, 23, 24, 39, 41, 42, 43, 43(ఎ) ప్రకారం దేశ ప్రజలకు, కార్మికులకు కొన్ని ప్రాధమిక హక్కులను కల్పించింది. ఆర్టీసిలో వున్న ట్రేడ్ యూనియన్లు కూడా భారత రాజ్యాంగానికి లోబడి రిజిస్టర్ అయిన సంఘాలే. ఆర్టీసి కార్మిక సంఘాలపై ఆంక్షలు విధించడం ద్వారా భారత రాజ్యాంగం కల్పించిన వాక్స్వాతంత్ర్యము, భావ ప్రకటన స్వేచ్ఛ, సమిష్టి బేరసారాల హక్కు, లివింగ్ వేజెస్ ను పొందే హక్కు, యాజమాన్యంలో కార్మికుల భాగస్వామ్యం అయ్యే హక్కులను నిరాకరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత ఆర్టీసి కార్మికులకు 2017 వేతన పెంపుదలపై ఏకపక్షంగా ప్రకటన చేసింది. కార్మిక సంఘాలతో కనీసం చర్చించలేదు. వారి అభిప్రాయాలు పరిగణన లోకి తీసుకోలేదు. వేతనాలు పెంచినట్లే పెంచి, 7సం?ల అరియర్స్ రిటైర్మెంటు అయ్యేటప్పుడు చెల్లిస్తామని చెప్పి తీరని అన్యాయం చేశారు. గత ప్రభుత్వం విలీనం ప్రకటన చేసినప్పుడు, విలీనం కంటే ముందే 11 సమస్యలను పరిష్కరించాలని, విలీన ప్రక్రియలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని కోరుతూనే, ఆ క్రమంలో 12 అంశాలలోని 80 సమస్యలకు సరైన పరిష్కారం చూపాలని కోరుతూ వినతిపత్రాలు ఇవ్వడంతో పాటు, ఎస్ డబ్ల్యు ఎఫ్ గా బుక్లెట్ కూడా తీసుకొచ్చామని గుర్తు చేశారు. విలీనానికి ముందే ఆ సమస్యలు పరిష్కారం కావాలన్నా, ప్రభుత్వం విలీన ప్రక్రియను ముందుకు తెచ్చినట్లయితే కార్మికులకు సరైన న్యాయం జరిగేటట్లు చూడాలంటే కూడా కార్మిక సంఘాల పాత్ర కీలకం అని ఎస్ డబ్ల్యు ఎఫ్ తెలియచేస్తున్నదని అన్నారు. అలాగే డిపో స్థాయిలో వస్తున్న సమస్యలు పరిష్కారం కావాలంటే కూడా కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి, స్వేచ్ఛగా పని చేసేలా చేయడం అవసరం.సంస్థ రక్షణ, కార్మిక హక్కుల పరిరక్షణలో కీలకమైన పాత్ర పోషించేవి కార్మిక సంఘాలు. అటువంటి కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేసి, ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని . ఆర్టీసి నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని,గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలనేవి కీలకమైన సమస్య అని, ప్రజాతంత్ర హక్కులు పునరుద్దరించబడితేనే పని భారాలు, వేధింపులు వంటి వాటిని నిలువరించే అవకాశాలు మెరుగవుతాయని ఎస్ డబ్ల్యు ఎఫ్ భావిస్తున్నదని తెలిపారు. ఈ ప్రజాతంత్ర హక్కుల పునరుద్ధరణ కోసం జరిగే ఆందోళనలో కార్మికులు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రీజియన్ కార్యదర్శి బత్తుల సుధాకర్, నల్లగొండ, సూర్యాపేట, మిర్యాలగూడ, యాదగిరిగుట్ట, దేవరకొండ, నార్కట్పల్లి డిపో కమిటీల అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు వి లక్ష్మయ్య, జి రమేష్ ,బొడ స్వామి, నరసింహయ్య, కృష్ణయ్య శ్రీ కంట్లం, పిచ్చయ్య బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు

# సమస్యలకు నిలయం అంగన్వాడీలు. పట్టించుకోని అధికారులు ,ప్రజా ప్రతినిధులు

### - ప్రభుత్వాలు మారిన అంగన్వాడి కేంద్రాల తలరాత మారలేదు

### - బాత్రూం,టాయిలెట్స్,ప్రహరీ గోడ లేక ఇబ్బందులు

### - కొన్నిచోట్ల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న అంగన్వాడీ టీచర్లు





కల్వకుర్తి నవంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:-బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసి విద్యా బుద్ధులు నేర్చుకోవాల్సిన ఆ చిన్నారులను సమస్యలు పట్టిపీడిస్తున్నాయి.స్వతంత్ర సిద్ధించి శతాబ్దం కావస్తున్న కల్వకుర్తిలోని అంగన్వాడి పాఠశాలలో పరిస్థితి పేరు గొప్ప ఊరు దిబ్బ అన్నట్లుగా తయారయింది.ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నారే తప్ప అంగన్వాడి పాఠశాల తలరాత మారడం లేదు. ప్రభుత్వాలు పేద,మధ్య తరగతి చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించి, ఉచిత పాఠాలను నేర్పించేందుకు అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేసింది. చిన్నారులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో సంతోషంగా అంగన్వాడీ కేంద్రంలో గడుపుతున్నారు. ఇక్కడికి వచ్చిన చిన్నారులు ఇంటినే మరిచిపోయే విధంగా మంచి వాతావరణాన్ని ఏర్పాటు చేసి అక్కడ చిన్నారులు రాయడం, చదవడం,ఆటలు,పాటలు, కథలు నేర్పిస్తూ వారిని మానసికంగా సంసిద్ధం చేసేందుకు అంగన్వాడి కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయి.కొన్ని గ్రామాలలో అంగన్వాడీ సెంటర్ కి రావాల్సిన విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆసక్తి చూపించడం లేదు.దీనికి కారణం కొన్ని గ్రామాలలో కొన్నిచోట్ల అంగన్వాడి కేంద్రాల లో టీచర్ల ప్రవర్తన నచ్చాక పంపించడం లేదని ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయి.కొన్ని గ్రామాలలో నేనే రాజు నేనే మంత్రి అనే రీతిలో ప్రవర్తిస్తున్న అంగన్వాడీ టీచర్లు కల్వకుర్తి మండలం లో సుమారు 70 అంగన్వాడీ కేంద్రాలు వివిధ గ్రామాలలో కొనసాగుతున్నాయి.ఈ 70 అంగన్వాడీ లను మూడు సెక్టార్లుగా కల్వకుర్తి, మార్చాలా,రఘుపతి పేట్ గా విభజించారు.ఒక్కొక్క సెక్టార్కు ఒక సూపర్వైజర్ ని ఏర్పాటు చేసి, వీరి ఆధ్వర్యంలో ప్రతినిత్యం కార్యకలాపాలు కొనసాగుతాయి.ఇలాంటి అమ్మ ఒడిని చాటుకునే అంగన్వాడీ కేంద్రాలలో బాత్రూం,టాయిలెట్ , త్రాగడానికి నీరు, ఆడుకోవడానికి వస్తువులు , కాంపౌండ్ వాల్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కల్వకుర్తి సెక్టార్ టాయిలెట్స్ ,తాగునీరు లేవుకల్వకుర్తి పట్టణ సెక్టార్ లో మొత్తం అంగన్వాడీలు 24 ఉన్నాయి.ఇందులో దాదాపుగా 16 అంగన్వాడీ కేంద్రాలలో టాయిలెట్ లేవు మరో 4 కేంద్రంలో త్రాగునీరు, కరెంటు,సదుపాయము లేవు. ఇప్పటికీ కొన్ని గ్రామాలలో సొంత భవనాలు,ప్రహరీ గోడ లేక అక్కడ చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఎండాకాలంలో ఉక్కపోత గురై విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. బహిరంగంగా మల,మూత్ర విషయం చేయడంతో చూసేవారు నవ్వుతున్నారు. మార్చలా సెక్టార్మార్చాలా సెక్టార్ లో అంగన్వాడీలు సుమారు 24 ఉన్నాయి.ఇందులో దాదాపు 16 అంగన్వాడి లలో మరుగుదొడ్లు లేవు ఉన్న వినియోగంలో లేకపోవడం గమనార్ధ మరి కొన్ని కేంద్రాలలో తాగునీటి సదుపాయము, ప్రహరి గోడలు లేక తల్లిదండ్రులు పిల్లల్ని అంగన్వాడి కేంద్రాలకు పంపాలంటే ఆందోళన గురవుతున్నారు.ఎలికట్ట తండాలో అంగన్వాడీ ఉన్న విద్యార్థులు లేక మూసి వేయడం జరిగింది,అక్కడ పనిచేస్తున్న అంగన్వాడీ టీచర్ మార్చాల అంగన్వాడి కేంద్రంలో విధులు నిర్వర్తిస్తున్నారు.జీడిపల్లి గ్రామంలో ప్రహరీ గోడ లేక విద్యార్థులను తమ తల్లిదండ్రులు అంగన్వాడి కేంద్రానికి పంపించట్లేదని విమర్శలు వస్తున్నాయి. కొంతమంది అంగన్వాడి టీచర్లు గర్భిణీ స్త్రీలను బాలింతలను వారు నడవలేని స్థితిలో ఉన్నా కూడా అంగన్వాడి కేంద్రాలకు వచ్చి ఆహారం తీసుకుపోవాలని హుకుం జారీ చేస్తున్నారన్న విమర్శలు వెలువెత్తుతున్నాయి. దీంతో నడవలేని స్థితిలో ఉన్న మేము అంగన్వాడి కేంద్రాలకు ఎలా వెళ్లాలని బాలింతలు, గర్భిణీ స్త్రీలు ప్రశ్నిస్తున్నారు. మరి కొన్ని చోట్ల అంగన్వాడీ కేంద్రాలను మూసి వేయడం జరిగింది.రఘుపతి పేట్ సెక్టార్రఘుపతి సెక్టార్ లో 23 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి .ఇందులో దాదాపు గా 15 అంగన్వాడి కేంద్రాలు టాయిలెట్స్ మరికొన్ని అంగన్వాడీకి త్రాగునీరు లేక చిన్నారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అమ్మ ఒడిని చాటుకునే అంగన్వాడీ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కరువయ్యాయి. కరెంటు,త్రాగునీరు,టాయిలెట్, ప్రహరీ గోడల నిర్మాణానికి ఇప్పటికైనా ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు స్పందించి అంగన్వాడి కేంద్రలపై దృష్టి సాధించాలని కోరుకుంటున్నారు. ఉన్నత ాధికారుల పర్యవేక్షణ లోపం విద్యార్థులకు శాపంఅంగన్వాడి కేంద్రాలను ఉన్నతాధికారులు మాసంలో గాని పక్షంలో గాని పర్యవేక్షించి విద్యార్థినీ విద్యార్థులకు అంగన్వాడీ కేంద్రాల్లో అందుతున్న భోజనం, పౌష్టికారం వసతులు , తాగడానికి నీరు, విద్యార్థులకు వెల్తురు,గాలి,నీరు,బాత్రూం సౌకర్యాలను వారు పర్యవేక్షించాలి.ఏక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న అన్నట్లుగా పరిరక్షణ లేకపోవడం ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో అంగన్వాడీల పరిస్థితి దయనీయంగా తయారయింది. కొన్ని పాఠశాలలో ఉపాధ్యాయులు మొక్కుబడిగా వచ్చి,పాటలు చెప్పకుండానే వెన్నుతిరిగి వెళు న్నారు.దీంతో విద్యార్థులకు వసతులు,సౌకర్యాలు లేక వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారు. ప్రజాప్రతినిధులు, ఉన్నత అధికారులు అంగన్వాడీలను పర్యవేక్షించి అంగన్వాడీలలో మౌలికతల కల్పనకు కృషి చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు,స్థానికులు కోరుతున్నారు .లేకపోతే బుడిబుడి నడకలు నడిచే విద్యార్థులకు భవిష్యత్ ప్రమాదకరమని చెప్పవచ్చు.

## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటి కుటుంబ సర్వే



సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 7:( వార్త మిర్రర్ ) నారాయణపూర్ మండల కేంద్రంలో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా మహమ్మదాబాద్ గ్రామపంచాయతీ లో ఇండ్ల జాబితాను విజయవంతంగా నిర్వహించాలని కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబోతు సురేష్ యాదవ్ తెలిపారు ఈ సర్వే కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అమరేందర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రవికాంత్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు



### బిఆర్ఎస్ నాయకులు శెట్టి శ్రీకాంత్ యాదవ్ వివాహ మహెూత్సవంలో పాల్గొన్న భువనగిరి బిఆర్ఎస్ నాయకులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

భారత రాష్ట్ర సమితి పార్టీ యువ నాయకుడు వడాయిగూడెం, బిఆర్ఎస్,గ్రామ శాఖ అధ్యక్షుడు, శెట్టి శ్రీకాంత్ యాదవ్ , వివాహంలో పాల్గొన్న బిఆర్ఎస్ భువనగిరి మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు,మాజీ ఎంపీపీ లు,కేశపట్నం రమేష్, అతికం లక్ష్మీనారాయణ గౌడ్,భువనగిరి మండల మాజీ, జడ్పీటిసి సందెల సుధాకర్,అబ్బగాని వెంకట్ గౌడ్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ గౌడ్, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు, డా.ర్యాకల శ్రీనివాస్, పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇట్టి కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు. ములే నాగేంద్రబాబు,సిలివేరు మధు,పోల ప్రవీణ్ కుమార్ గౌడ్, జనగాం మహేష్, బాత్కా అశోక్,గంజి సందీప్,యశ్వంత్, హైమద్, పాల్గొన్నారు



## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 7 :( వార్త మిర్రర్ )

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలోని వెంకంభావి తండకు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కరంటోతు రాము,నాజీ తృతీయ పుత్రుడు కరంతోతు రవి, మనీషా, వివాహానికి స్థానిక వెంకంభావి తండా మాజీ సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర గిరిజన సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు. పాను గోతుపాండురంగ నాయక్ కుటుంబ సభ్యులు వీరి వివాహానికి 100 కిలోల బియ్యం వివాహ సందర్భంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు కరం టోతు రాము, కరంటో తునాజీ ,కరంటోతు రాజు, లలిత,కరంటోతు లక్ష్మణ్, కరంటో తు రవి, గ్రామ నాయకులు కరం టో తుమోత్య, కోర్ర శ్రీను ,రఘు,దాస్య, తరుణ్ ,ఆకాష్ రాజ్, శోభ, చంటి,రవి, దేవజా, కిరణ్, శ్రీకాంత్, లోకేష్, జీవన్, చింటు, రాంరెడ్డి, రాజు, భోజ్యా, కృష్ణ, కిట్టీ,గణేష్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు
## అక్రిడిటేషన్ రూల్స్‌లో కొంత భాగాన్ని కొట్టిసిన హైకోర్టు.

కల్వకుర్తి,నవంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:–చిన్న పత్రికల్లో పని చేసే జిల్లా,నియోజక వర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది.ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ – 2016 లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది.చిన్న వార్తా పత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది.2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్ నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే,జస్టిస్ జే. శ్రీనివాస రావు ధర్మాసనం విచారణ చేపట్టింది.వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం చిన్న పత్రికల్లో పని చేసే జర్నలిస్టులను ఏ,బీ,సీ,డీ కేటగిరీ లుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు.తగిన వివరణ, సమర్థన లేకుండా మిగతా వారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వక పోవడం చెల్లదు.రెండు నెలల్లో పారదర్శక, హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి అని ఆదేశించింది.



## అధైర్య పడొద్దు అండగా ఉంటా.. ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్

కల్వకుర్తి.తలకొండపల్లి నవంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:–తలకొండపల్లి మండల కేంద్రంలో నూకం అంజమ్మ భర్త పేరు లింగయ్యకి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇండ్ల నిర్మాణంలో భాగంగా స్లాబ్ నిర్మాణం కు సీకులు సిమెంట్ ఇప్పించడం జరిగింది.నిరుపేద కుటుంబాలకు ఇంటి నిర్మాణం కోసం మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ స్థానిక జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గారు తన ట్రస్టు ద్వారా సీకులు స్సిమెంట్,ఇప్పించడం జరిగింది.ఈ సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలిత జ్యోతయ్య,మాజీ జెడ్పిటిసి నరసింహ మండల సింగల్ విండో డైరెక్టర్ శేఖర్ సింగల్ విండో డైరెక్టర్ యాదయ్య సజ్జు భాష మాజీ వార్డ నెంబర్ నూకం కోటేశ్వర్,విటల్ వెంకటేష్ నరసింహ రవికుమార్, నరసింహ, దశరథ రాజు తదితరులు పాల్గొన్నారు.



## ఈనెల 9న తెలంగాణ జన సమితి
## జిల్లా సమావేశం పాల్గొననున్న ఎమ్మెల్సీ కోదండరాం

మిర్యాలగూడ, నవంబర్7 (వార్త మిర్రర్) నవంబర్ 9న నల్గొండ పట్టణంలో తెలంగాణ జన సమితి జిల్లా ప్లీనరీ సమావేశం, ప్రొఫెసర్ కోదండరాం ఎమ్మెల్సీ , పౌర సమాజంతో మాట ముచ్చట కార్యక్రమమును విజయవంతం చేయాలని ఆహ్వాన కరపత్రాలను ఈరోజు అమరవీరుల స్థూపం దగ్గర ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని ఉద్యోగ సంఘాల నాయకులు, మరియు మేధావులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్, మిర్యాలగూడ నియోజకవర్గ ఇన్చార్జి లావురి క్రాంతి కుమార్ ,జిల్లా నాయకులు సైదా నాయక్, ప్రకాష్ నాయుడు, రవీందర్ నాయక్, నాగేశ్వరావు ,హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నిరుపేద విద్యార్థి ఉన్నత చదువుకి ఆర్థిక సహాయం
## - పొల్యూషన్ బోర్డ్ సభ్యులు..బాలాజీ సింగ్

కల్వకుర్తి నవంబర్ 7 వార్త మిర్రర్ ప్రతినిధి:– దళిత జాతి బిడ్డ ఎట్టి సాయి కిరణ్ ఎంబిబిఎస్ సీట్ అవకాశం రావడం జరిగింది.బలరాం నగర్ కాలనీకి చెందిన ఎట్టి సాయి కిరణ్ ఆర్థిక పరిస్థితుల వల్ల ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని తెలంగాణ ఉద్యమ ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ బోర్డ్ సభ్యులు బాలాజీ సింగ్ ఎట్టి సాయి కిరణ్ కి రూ"25 వేల రూపాయల ఆర్థిక సాయం చేయడం జరిగింది.ఎట్టి సాయి కిరణ్ హాస్టల్ వసతు కల్పిస్తూ ఐదు సంవత్సరాలకు వరకు తమదే బాధ్యత అని ఇంకా ఉన్నత చదువులు చదువుకోవాలని వారి తల్లిదండ్రులకు అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసానిచ్చారు. ఇంకా ఏమైనా అవసరాలు ఉన్న తమ దృష్టికి తీసుకురావచ్చు అని అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ మక్బూల్ ఒకటో వార్డు కౌన్సిలర్ బాలు బ్లాకు కాంగ్రెస్ బీసీ విభాగం అధ్యక్షులు గోపాల్ బ్లాకు కాంగ్రెస్ బీసీ విభాగం ఉపాధ్యక్షులు సైదులు యాదవ్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ఎస్సీ విభాగం అధ్యక్షులు పరుశపాకుల శేఖర్ బాలనగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం హుడా ఆడిటోరియాన్ని మినీ రవీంద్ర భారతి గా నిర్మాణం

**డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో రోడ్లు, భూగర్భ డ్రైనేజీ ఏర్పాటుకు నిధులు కేటాయించాలి**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి వినతి పత్రం సమర్పించిన వనస్థలిపురం కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి**

**వెంటనే ఇట్టి పనులకు నిధులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సీఎం రేవంత్**

**డివిజన్ అభివృద్ధి కోసం విశేషంగా స్పందించిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి**



ఎల్బీనగర్ 7 నవంబర్ వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యల పరిష్కారం కోసం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెర వేర్చడానికి కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర్ రెడ్డి గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో కలసి వినతి పత్రం సమర్పించారు. తన డివిజన్ పరిధిలోని ప్రధానంగా ఎల్బీనగర్ నియోజకవర్గ ప్రజలతో పాటు వనస్థలిపురం డివిజన్ ప్రజలకు ఎన్నో ఏళ్లుగా హామీలకే పరిమితమై ప్రధాన సమస్యగా మిగిలిన హుడా ఓపెన్ ఆడిటోరియంలో మినీ రవీంద్ర భారతిని నిర్మించాలని ముఖ్యమంత్రికి కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా విన్నవించారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న మినీ రవీంద్ర భారతి నిర్మాణం పనులు పూర్తి చేసి నట్లయితే ఈ ప్రాంత పేద, మధ్య తరగతి ప్రజలకు అన్ని విధాల ఉపయోగ పడుతుందని ముఖ్యమంత్రికి వివరించినట్లు వెంకటేశ్వర్ రెడ్డి చెప్పారు. అంతే కాకుండా డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారుల నిర్మాణం తో పాటు ప్రతీ కాలనీకి భూగర్భ డ్రైనేజీ, రోడ్ల నిర్మాణాలు చేపట్టడానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రికి అందజేసిన వినతి పత్రంలో కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. తాము తెలిపిన సమస్యల పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు తాను ఇచ్చిన వినతి పత్రాన్ని అందజేసి వెంటనే నిధులు కేటాయించి అభివృద్ధి పనులు త్వరలో ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి వెల్లడించారు. తమ సమస్యలపై స్పందించి వెంటనే అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వనస్థలిపురం డివిజన్ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తున్నట్లు కార్పొరేటర్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

# ప్రజలపై భారం మోపుతున్న మోడీ పాలనను పారదోరాలి

## 6 గ్యారంటీలను అమలు చేయాలి

## పట్టణ మహాసభలో జూలకంటి



మిర్యాలగూడ, నవంబర్ 7:–( వార్త మిర్రర్ ప్రతినిధి)

ప్రజలపై భారాలు మోపుతున్న మోడీ పాలనకు ప్రజలు రాజకీయకంగా చేతన్య వంతులై బుద్ధి చెప్పాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మార్కండేయ ఫంక్షన్ హాల్లో వేముల రామిరెడ్డి నగర్, ఎండి మహమూద్ ప్రాంగణంలో పట్టణ 13 వ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజా సంపదను కార్పొరేట్ వారికి అప్ప చెపుతూ మత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. దేశంలో బిజెపి, ఆర్ఎస్ఎస్, ఆదాని అంబానీ, సర్కారు నడుస్తున్నదన్నారు. లక్షల కోట్ల రూపాయలు ప్రజలపై అప్పులుగా ఉంచారని విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిస్టు పార్టీ ప్రజల కోసం పనిచేస్తుందని గుర్తు చేశారు. ప్రపంచ ప్రజలందరూ కమ్యూనిస్టు పాలనకు మద్దతు తెలుపుతున్నారని అందులో భాగంగా ఇటీవల కొన్ని దేశంలో జరిగిన ఎన్నికల్లో రుజువు అయిందన్నారు. మోడీ ప్రజా వ్యతిరేక విధానాలను అణిచివేసే దమ్ము, ధైర్యం కేవలం కమ్యూనిస్టు పార్టీకే ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలిచ్చి అధికార%శీ% లోకి వచ్చిందని ఇప్పుడు ఆ హామీలను విస్మరిస్తుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 11 మాసాలు అవుతున్న హామీలు అమలు చేయడం లేదని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అమలు అవుతున్న సంక్షేమ పథకాలలో లోపాలను అరికట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. మోసి ప్రక్షాళన పేరిట పేదల ఇళ్లను తొలగిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రభుత్వ తప్పులను తప్పిపుచ్చుకునేందుకు రాజకీయ నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజల సంక్షేమంపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు కార్యకర్తలగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ సమస్యలను గుర్తించి వాటి పరిష్కార కోసం ఉద్యమాలు చేయాలని కోరారు. గ్రామ వార్డు స్థాయిలో పార్టీ బలోపేత%శీ% కు పాటుపడాలన్నారు. లోపాలను అధిగమించి పార్టీ నిర్మాణాన్ని ప్రతిష్ట చేయాలన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికలకు కార్యకర్తల సిద్ధం కావాలన్నారు. సీనియర్ నాయకులు భవాండ్ల పాండు, అరుణ అధ్యక్షత న జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా నాయకులు విరేపల్లి వెంకటేశ్వర్లు, రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, ఆయూబ్, ఎండి అంజాద్ తిరుపతి రామ్మూర్తి, పరుశురాములు, వరలక్ష్మి, సీతారాములు, సీనియర్ నాయకులు గాదె పద్మ తదితరులు పాల్గొన్నారు.

## మూసి పునర్జీవం పై పరిశీలన
## కాదు బస్వాపురం రిజర్వాయర్ ను పరిశీలించాలి
### బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్) తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బస్వాపూర్ రిజర్వాయర్ ఉమ్మడి నల్లగొండ జిల్లా సాగునీటి సదుపాయం కోసం ఏర్పాటైన బస్వాపూర్ రిజర్వాయర్ 90 శాతం పనులు పూర్తయ్యాయని, కాలేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా 11.30 టీఎంసీల సామర్థ్యంతో కూడిన ఈ రిజర్వాయర్ నిర్మాణం పూర్తి చేయాలని ఉమ్మడి జిల్లాకు సాగునీటి సదుపాయం కల్పించాలని అన్నారు బస్వాపూర్ రిజర్వాయర్ కింద నిర్వాసితులకు పరిహారం పునరవాసం కల్పించాలని అన్నారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు డా, ర్యాకల శ్రీనివాస్



## మహేశ్వరం నియోజకవర్గం లో విద్యుత్ సమస్య లేకుండా చూడాలి
## -విద్యుత్ అధికారులతో కే ఎల్ ఆర్ చర్చ.

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 7 ==మహేశ్వరం నియోజకవర్గంలో విద్యుత్ సమస్య లేకుండా చూడాలని అధికారులను మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు. తుక్కుగూడ కేఎల్ఆర్ కార్యాలయంలో ఎస్ఈ, డీఈ, ఏడీ సహా ఏఈలు మర్యాదపూర్వకంగా లక్ష్మారెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కిచ్చెన్న మాట్లాడుతూ....ట్రాన్స్ఫార్మర్ల కొరత, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలన్నారు. అవసరమైన కరెంటు సామగ్రి కోసం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో మాట్లాడి అన్ని ఏర్పాట్లు చేస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. భవిష్యత్ (20 ఏళ్ల పాటు) విద్యుత్ అవసరాలకు దృష్టిలో పెట్టుకుని అందుకు అనుగుణంగా ఏర్పట్లు చేసుకోవాలని అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులతోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి స్వగ్రామంలో "డైనమిక్ లీడర్ " పుస్తక ఆవిష్కరణ

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ధనుంజయ్ నేత ) .. నవంబర్ 7 ==

ప్రతి క్షణం ప్రజల కోసం పోరాడే సైనికుడు మన ప్రియతమా ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినము సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మాజి వైస్ చైర్మన్ చిగురింత నర్సింహా రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వెలువడిన రేవంత్ రెడ్డి జీవిత చరిత్ర " డైనమిక్ లీడర్ " పుస్తకాన్ని ముఖ్యమంత్రి స్వ గ్రామం కొండారెడ్డిపల్లి లో ముఖ్యమంత్రి సోదరులు ఏనుముల కృష్ణ రెడ్డి మరియు ఏనుముల జగదీశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ,సీనియర్ నాయకుడు రమేష్ గౌడ్, దిండు శ్రీనివాస్ గౌడ్ వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా
## చేపట్టిన కుల గణన సర్వే విజయవంతం చేద్దాం
### కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్

వార్త మిర్రర్ ( రంగారెడ్డి జిల్లా ప్రతినిధి.. ధనుంజయ్ నేత ) .. నవంబర్ 7 ==

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేకు ప్రతి ఒక్కరు సహకరించాలని హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ ప్రజలను కోరారు.హస్తినాపురం డివిజన్ తుల్జా భవాని నగర్ లో కుల గణన పై జరిగిన సర్వేలో జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పటేల్, డిప్యూటీ కమిషనర్ సేవ ఇస్లావత్, తో కలసి కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేలో ప్రతి ఒక్కరూ పాల్గొని తాము ఇచ్చిన వివరాలను సర్వే కొచ్చిన అధికారులు నమోదు చేసుకుంటారని ఇంటి యజమాని కిరాయిదారుడు అందరూ తమ తమ వివరాలను ఇచ్చి ఈ కుల కులగణన సర్వేన విజయవంతం చేయాలని కార్పొరేటర్ డివిజన్ ప్రజలను కోరారు



## ఘనంగా ప్రారంభమైన
## శ్రీ సీతారామ చంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 7 జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామంలో శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో గురువారం స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమంలో భాగంగా వేద పండితులు చెరుకు రాజేశ్వర శర్మ పర్యవేక్షణలో ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకాలు గావించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేద పండితులు రాంగోపాల్ ఆచార్యులు, జగన్నాథ ఆచార్యుల ఆధ్వర్యంలో వేదమంత్రో చరణల మధ్య మేల తాళాల నడుమ అంకురార్పణ, యాగశాల ప్రవేశం, నవగ్రహ స్థాపన, కలశ కుండ స్థాపన చేసి, యజ్ఞ హెూమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోలరాజు, మాజీ సర్పంచ్ వాసరి రవి, ఉపసర్పంచ్ జకిలేటి హరీష్ రావు, మాజీ ఎంపీటీసీ మోహన్, ఆలయ కమిటీ సభ్యులు భోయిని నరేందర్, యిద్ధం గంగారెడ్డి, అంబల్ల జీవన్ రెడ్డి, అనుపురం సత్యం గౌడ్, చల్ల రాజేందర్ రెడ్డి, అయిండ్లెని గంగారెడ్డి, లింబయ్య, గ్రామ యువకులు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.



# కాప్రా లో గ్రామకంఠం భూమి దర్జాగా కబ్జా

## ఎమ్మెల్యే గారు మీరే ఈ స్థలాన్ని కాపాడాలి

## పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు

## గుడి స్థలం,గ్రామకంఠాన్ని మింగేస్తున్న కబ్జాకోరులు

కాప్రా,వార్త మిర్రర్,నవంబర్ 07:కాప్రా గ్రామ కంఠం భూమిని కొందరు భూకబ్జాదారులు దర్జాగా కబ్జా చేస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమని స్థానికులు వాపోతున్నారు.కాప్రా గవర్నమెంట్ స్కూలు పక్కన దశాబ్దాల కాలంగా గ్రామ కంఠం భూమిలో హోలీ పండుగ సమయంలో కాముని కాల్చే ఆచారం కొనసాగుతుంది.దసరా రోజు జమ్మి చెట్టు పూజ కూడా ఇక్కడ నిర్వహించడం ఆచారంగా కొనసాగుతుంది. అట్టి భూమిని కొందరు భూ కబ్జాదారులు షెటర్లు వేసి కబ్జా చేసేందుకు పనులు ప్రారంభించారని స్థానికులు విమర్శిస్తున్నారు.స్థానిక ఎమ్మెల్యే బండార్ లక్ష్మారెడ్డి గారు చొరవ చూపి గ్రామ కంఠం భూమిని కాపాడాలని స్థానికులు మొరపెట్టుకుంటున్నారు. స్థానికంగా నలుగురైదుగురు భూకబ్జాదారులు ఇటీవల దేవాలయ భూమిని కబ్జా చేశారని పోలీస్ కేసు అయినప్పటికీ అది చాలాదన్నట్టుగా నేడు గ్రామకంఠం భూమిని కూడా కబ్జా చేస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు.కాప్రా మండల కార్యాలయానికి కూతవేటు దూరంలో గ్రామ కంఠం భూమినీ కబ్జా చేస్తూ పనులు చేపడుతుంటే టౌన్ ప్లానింగ్ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నారు.జిహెచ్ఎంసి అధికారుల అండదండలతో కబ్జా చేసి కొందరు వ్యక్తులు సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపిస్తున్నారు.కబ్జాదారులకు స్థానిక కొందరు నాయకులు పరోక్షంగా సహకరించడంతో ప్రభుత్వ,దేవాలయ స్థలాలు,గ్రామ కంఠం భూము లను దర్జాగా కబ్జాలు చేస్తూ కోట్లాది రూపాయలు గడిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.గ్రామ కంఠం భూమిని కబ్జా చేస్తున్న వ్యక్తులపై వెంటనే క్రిమినల్ కేసులు పెట్టి భావితరాలకు ప్రభుత్వ భూములను కాపాడాలని కోరుతున్నారు.




## కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తుంది

## ఎమ్మార్పీఎస్ టిఎస్నియోజకవర్గఅధ్యక్షులు పొట్ట మురళి

దేవరకొండ నవంబర్ 07 వార్త మిర్రర్ :ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్రం స్వాగతిస్తుందని మాయ మాటలు చెప్పి ఇప్పటివరకు వర్గీకరణ ఉత్తర్వులు జారీ చేయకపోవడం సిగ్గుచేటు అని ఎమ్మార్పీఎస్ టీఎస్ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు పొట్ట మురళి మాదిగ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన ప్రభుత్వ ఉద్యోగాలలో జీవో 55 ప్రకారం ఉద్యోగాలు ఇవ్వకుండా రేవంత్ రెడ్డి కొత్త జీవో 29 ప్రకారం ఉద్యోగాలను ఇవ్వడం ద్వారా ఎస్సీ ఎస్టీ బీసీలకు అన్యాయం జరిగిందని రిజర్వేషన్ ప్రకారం మాదిగలకు రావలసిన ఉద్యోగాలు రాకుండ మాదిగ జాతికి అన్యాయం చేయడం జరిగింది అని ఆయన అన్నారు.వర్గీకరణ విషయంలో ఇంకా ఆలస్యం చేస్తే జాతి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయాల్సి వస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అందుగుల సైదులు మాదిగ చందంపేట మండల అధ్యక్షులు కొమ్ము ఉదయ్ దేవరకొండ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు తరి గోవర్ధన్ దర్శనం శివ ఎర్ర విజయ్ చాట్లా ప్రశాంత్ రత్నయ్య లక్ష్మణ్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ వాడకంపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 7.. నల్లకుంట ట్రాఫిక్ ఇన్స్ పెక్టర్ రాంబాబు,తార్నాక ఆర్ట్స్ యూటర్న్ వద్ద నల్లకుంట ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ రాంబాబు,ఎస్సై నిరంజన్ నేతృత్వంలో హెల్మెట్ లేని వాహనదారులను ఆపి చలాన్లు వేసి వారికి కౌన్సెలింగ్ చేశారు. హెల్మెట్ లేకుండా వాహనం నడపవద్దని వారికి సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి జాగ్రత్తగా వెళ్లాలని వారు సూచించారు.



## ఘనంగా కామ్రేడ్ పల్లా కిష్టారెడ్డి రెడ్డి 40వ వర్ధంతి వేడుకలు

దేవరకొండ నవంబర్ 07 వార్త మిర్రర్

దేవరకొండ మండలం పడమటిపల్లి సిపిఐ సీనియర్ నాయకులు

(1959 నుండి1982 వరకు ఏకగ్రీవ సర్పంచ్) పడమటి పల్లి కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతలో ఒకరు మాజీ గ్రామ శాఖ కార్యదర్శి అమరజీవి కామ్రేడ్ పల్లా కిష్టారెడ్డి రెడ్డి 40వ వర్ధంతి సందర్భంగా వారి స్మారక స్థూపానికి,చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ పల్లా నర్సింహారెడ్డి.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి,శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి,మండల కార్యవర్గ సభ్యులు కిన్నెర యాదయ్య,వలమల్ల ఆంజనేయులు, గంగిడి రాంరెడ్డి,శాఖ సహాయ కార్యదర్శిలు కాటం గోవర్ధన్,కడారి నరసింహ,సభ్యులు ఉడుత జంగయ్య,పల్లె కృష్ణయ్య, పల్లె లాలమ్మ, కాటం అంజమ్మ,కడారి వెంకటయ్య, పల్లె యాదయ్య,పల్లె భారీములు,ఇప్పలపల్లి పెద్ద జంగయ్య,ముడి రాజు,కిన్నెర సంజీవ, పల్లా జనార్దన్ రెడ్డి,పల్లా వెంకట్ రెడ్డి,పాత్లవత్ ధర్మ, పల్లా రామచంద్ర రెడ్డి, కావలి బాల్రం బచ్చగల కృష్ణయ్య,నూనె లక్ష్మయ్య,దాసరి మహేష్,నూనె రమణమ్మ,బొడ్డుపల్లి కొండల్,దాసరి చంద్రయ్య, కాటం లక్ష్మయ్య, పల్లె మున్ని,కాటం భాగ్యమ్మ, ఎండి ఉస్మాన్,తదితరులు ఉన్నారు.

# మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

## ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

నేరెడుగొమ్ము నవంబర్ 07 వార్త మిర్రర్ నేరెడుగొమ్ము మండల పరిధిలోని వైజాక్ కాలని వద్ద నాగార్జున సాగర్ బ్యాక్ వాటర్ లో మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా జిల్లా మత్స్యశాఖ అధికారులతో కలిసి చేప పిల్లల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని,13లక్షల రవ్వ,బొచ్చ, మ్రింగళ చేప పిల్లలను పంపిణీ చేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు.నియోజకవర్గంలో అన్ని మండలాల్లో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని, చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగా లేకున్నా సీఎం రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగులకు ప్రమోషన్లు కల్పించడంతో పాటు బదిలీల ప్రక్రియను పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఠంచనుగా ఒకటో తారీఖునే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లిస్తున్నాము. ఇంత చేస్తున్నా కూడా బీఆర్ఎస్ నాయకులు తమ రాజకీయ లబ్ధి కోసం ప్రజలను రెచ్చగొడుతున్నారని విమర్శించారు.ఈ మార్కెట్ నాయిని మాధవ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు కృష్ణయ్య,మాజి జడ్పీటీసీ బాలు నాయక్,మాజి ఎంపీపీ బిక్కు నాయక్, సీనియర్ నాయకులు యుగంధర్ రెడ్డి, పాప నాయక్,



కొండల్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కోరేట్ల మాజి సర్పంచ్ ధోండేటి మల్లా రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు లక్ష్మి, శ్రీనివాస్, హన్మ నాయక్,జైపాల్ నాయక్, హెమ్లు నాయక్, కేతావత్ రమేష్ నాయక్, వైజాగ్ బంగారి,మండల పార్టీ అధ్యక్షులు బాధ్య నాయక్,కో ఆప్షన్ సభ్యులు సాదిక్,గడ్డం వెంకటయ్య,యువ నాయకులు సుభాష్ నాయక్,జిల్లా అధికారి ఎమ్.చారిత, అభివృద్ధి అధికారి మారయ్య,తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

కొండ మల్లేపల్లి నవంబర్ 07 వార్త మిర్రర్

కొండమల్లెపల్లి మండల పరిధిలోని పెండ్లీపాకల గ్రామం వద్ద ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి, వరి ధాన్యం సేకరణ రికార్డును పరిశీలించి ,రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అధికారులను ఆదేశించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని రైతులకు సూచించారు. అన్నదాతలు దళారులను నమ్మి మోస పోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవ రెడ్డి, పీఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీదర్ రెడ్డి,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, జడ్పీటిసి సలహాదారుడు యుగంధర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,మాజి ఎంపీపీ బిక్కు నాయక్,మాజి సర్పంచులు పాప నాయక్, దొండేటి మల్లా రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటయ్య,యువ నాయకులు సుభాష్ నాయక్, కేతావత్ నాయక్, హేమ్లా నాయక్ఏఈఓ డి టి సి ఎస్ హన్మంతు శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలగారంను

## ఘనంగా సన్మానించిన సివిల్ ఇంజనీరింగ్ అధ్యాపకులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 7 ....చారిత్రక ఉస్మానియా విశ్వవిద్యాలయ 26వ ఉపకులపతిగా పదవీబాధ్యతలు చేపట్టిన ఆచార్య కుమార్ మొలుగారం ను .... ఓయూ సివిల్ ఇంజినీరింగ్ విభాగం ఘనంగా సత్కరించింది. తమ విభాగం నుంచి విశ్వవిద్యాలయానికి నాయకత్వం వహించే అవకాశం ఆచార్య కుమార్ కు రావటం గర్వంగా ఉందని ఈ సందర్భంగా ఆయన సహచర అధ్యాపకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కుమర్ సివిల్ ఇంజినీరింగ్ లో అసిస్టెంట్, అసోసియేట్, ప్రొఫెసర్, సీనియర్ ప్రొఫెసర్ గా తన ప్రస్తానాన్ని పంచుకున్నారు. మూడు దశాబ్దాల పాటు బోధన వృత్తి ఎంతో సంతృప్తినిచ్చిందని గుర్తు చేసుకున్నారు. అంకితభావం, నిబద్ధతతో పనిచేస్తే ఎప్పటికైనా ఉన్నతశిఖరాలకు చేరుకోవచ్చనేందుకు తన కేరీరే ఉదాహరణగా చెప్పుకొచ్చారు. ఉస్మానియా మనందరికీ అన్నీ ఇచ్చిందన్న కుమార్... డిపార్ట్ మెంట్, కళాశాల, విశ్వవిద్యాలయ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేసి వారసత్వాన్ని నిలబెడదామని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విభాగాధిపతి ప్రొఫెసర్ కె.ఎల్ రాధిక నేతృత్వంలో సీనియర్ ఆచార్యులు వి. భిక్షు, ఎం గోపాల్ నాయక్, ప్రొఫెసర్ రాజశేఖర్, ఇతర అధ్యాపకులు ప్రొఫెసర్ కుమార్ కు హృదయపూర్వక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.



## అనారోగ్యంతో బాధపడుతున్న

## హోంగార్డుకు చేయుత నందించిన నల్లకుంట ట్రాఫిక్ పోలీసులు

## ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్న హోంగార్డు శ్రీనివాసులు



సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 7 ... నిరుపేద అయినా హోంగార్డు శ్రీనివాసులు అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి అతని కి మెరుగైన చికిత్స చేయించేందుకు కృషి చేయాలని శ్రీనివాసులు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. నల్లకుంట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఎం.శ్రీనివాసులు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ – క్రమంలో విషయం తెలుసుకున్న ఇన్స్పెక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో వెంటనే అతనిని బోడుప్పల్ లోని అభయ హాస్పిటల్లో చేర్పించారు. నిరుపేద అయిన హోంగార్డు శ్రీనివాసులుకు చికిత్స నిమిత్తం ఎస్సైలు, ఏఎస్సైలు, హెడ్కానిస్టేబుల్లు ఇతర సిబ్బంది కలిసి అతనికి ఆర్థిక సహాయం చేశారు. అనంతరం ఇన్స్ పెక్టర్ వైద్యులతో మాట్లాడారు. వెంటనే మెరుగైన వైద్యం నిమిత్తం ఆంబులెన్స్ ద్వార సికింద్రాబాద్ లోని కిమ్స్ హాస్పిటల్లో చేర్పించారు.



## ఓయూ రిజిస్టార్ ప్రొ. నరేష్ రెడ్డి ని ఘనంగా సన్మానించిన

## కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాల అధ్యాపకులు

సికింద్రాబాద్, వార్తా మిర్రర్ నవంబర్ 7 : ప్రతిష్టాత్మక ఉస్మానియా యూనివర్సిటీ రిజస్ట్రార్ గా ప్రొ.నరేష్ రెడ్డి ఇటీవల పదవీ భాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ కళాశాలలో అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ నరేష్ రెడ్డి ఒ.యూ రిజిస్ట్రార్ కావడం తమ కళాశాలకే గర్వకారణమన్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అదిష్టించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆకళాశాల ప్రిన్సిపల్ ప్రొ. శ్రీరాములు, మేనేజ్మెంట్ హెడ్.ప్రొ.వై. జాంగీర్, కామర్స్ విభాగం హెడ్.ప్రొ. ఎం.గంగాధర్, ప్రొ. కృష్ణ చైతన్య, ప్రొ.స్మిత సంబ్రాణి తదితరులు పాల్గొన్నారు.




## దేవరకొండ సాయి సూర్య పార్బాయిల్డ్ బిల్లులో అగ్ని ప్రమాదం

## షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధమైన గోన సంచులు

దేవరకొండ నవంబర్ 07 వార్త మిర్రర్ :దేవరకొండ మండలం మైనంపల్లి గ్రామంలోని సాయి సూర్య బార్ బాయిల్డ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మిల్లులో బుధవారం తెల్లవారుజామున షార్ట్ సర్క్యూట్ తో మిల్లు లోని గదిలో నిల్వ ఉంచిన గోనే సంచులు విద్యుత్ షాక్ తో పూర్తిగా దగ్ధమైపోయాయి. అది గమనించిన మిల్లు సిబ్బంది వెంటనే దేవరకొండ అగ్నిమాపక దళానికి సమాచారం ఇవ్వడంతో వెంటనే స్పందించిన వారు దాదాపు మూడు నాలుగు గంటలకు కష్టపడి మంటలను అదుపు చేశారని మిల్లు యజమానియం వారు తెలిపారు. మిల్లులో పెద్ద ప్రమాదం జరగకుండా అగ్నిమాపక సిబ్బంది చాకచక్యంగా మంటలను అదుపు చేసినప్పటికీ గదిలో నిలువచేసిన గోనెసంచులు ఒక్కసారి మంటలు గదిలోని గోనెసంచులన్నీ పూర్తిగా దగ్ధమయ్యాయి అని వాటి విలువ దాదాపుగా 60 నుండి 70 లక్షల వరకు ఉంటుందని యజమాన్యం తెలిపారు. సకాలంలో స్పందించి వారు పెద్ద ప్రమాదం జరగకుండా ఆపారని దేవరకొండ అగ్నిమాపక శాఖ ఇంచార్జ్ నాగుల్ మీరాను మిల్లు యజమాన్యం దామెర కుమార్ శ్రీను శీలం శ్రీను, వారికి ధన్యవాదాలు తెలిపారు.




## వరి కోతల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

## చెన్నూరు ఏడీఏ బానోత్ ప్రసాద్.

మందమర్రి నవంబర్ 7: వార్త మిర్రర్ ప్రతినిధి రైతులు వరి కోతల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తద్వార తాలు,తప్ప లేని నాణ్యమైన ధాన్యం పొందవచ్చని వ్యవసాయ శాఖ చెన్నూర్ ఎడిఎ బానోత్ ప్రసాద్ అన్నారు.గురువారం మండలంలోని సారంగపల్లి గ్రామంలోని పొలాల్లో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.వరి కోతల కోసం వినియోగించే హార్వెస్టర్ యంత్రంలో ఫ్యాన్ వేగం 18 ఆర్పీయం ఉండేలా చూసుకోవాలని తద్వార నాణ్యమైన ధాన్యం దిగుబడి వస్తుందని వరి సరిగా ఎండినతరువాతనే కోతలు చేపట్టాలని, అనంతరం ధాన్యంలో 14 నుంచి 17 శాతం కి మించకుండా చూసుకోవాలని సూచించారు.అంతే కాకుండా పత్తిలో తేమ 8నుండి12 శాతం మాత్రమే ఉండాలని, ఎక్కువ తేమ ఉన్న యెడల పట్టాలపై పత్తిని సరైన తేమ శాతం వచ్చువరకు ఆరబెట్టాలని సూచించారు. తేమ శాతం ఎంత తక్కువగా ఉంటే అంత మద్దతు ధరలో పెరుగుతుందని సూచించారు. వరి సన్న రకాలకు రూ.500 బోనస్ పై అవగాహన కల్పించారు.అనంతరం గ్రామంలోని రైతు గౌస్ సాగు చేసిన శ్రీరామ సీడ్స్ వారి ఉష వరి రకాన్ని పరిశీలించి,పంట బాగుందని,గొలక,గింజలు బాగుండి, తాటాకు తెగులు తట్టుకుంటుంది అని,చౌడు భూముల్లో కూడా బాగా వచ్చిందన్నారు. ఆయన వెంట ఏఈఓ ముత్యం తిరుపతి, శ్రీ రామ సీడ్స్ ఆర్.ఎం. మహేందర్ రెడ్డి,సేల్స్ ఇంచార్జ్ మహేందర్,రమేష్,రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిచ్చి మొక్కలను తొలగించాలి

### ధర్మ సమాజ్ పార్టీ నాయకులు నందిపేట రాజు



మందమర్రి నవంబర్ 7: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణ మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కే1ఎ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో పిచ్చి మొక్కలు ఏపుగా పెరిగి విషపురుగులకు నిలయంగా మారిందని వెంటనే పిచ్చి మొక్కలను తొలగించాలని ధర్మ సమాజం పార్టీ జిల్లా ప్రచార కమిటీ నాయకులు నందిపేట రాజు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పాఠశాల ఆవరణలో తరచు పాములు సంచరిస్తున్నాయని దీంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే పాఠశాల ఆవరణలోని పిచ్చి మొక్కలను, చెత్తాచెదారని తొలగించి పారిశుద్ధ్యం మెరుగు పరిచి విద్యార్థుల భయాందోళనలు తొలగించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ పి నాయకులు కల్లూరి క్రాంతి కుమార్ లు పాల్గొన్నారు.



## వీరనారి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ను కలిసిన టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

### - వీరనారి ఐలమ్మ మహిళా యూనివర్సిటీ తొలి వైస్ ఛాన్సలర్ కు శుభాకాంక్షలు తెలిపిన రజక నాయకులు

హైదరాబాద్, నవంబర్ 07(వార్త మిర్రర్):భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపై వీరోచితంగా పోరాడి లక్షల ఎకరాలు పేదలకు పంచిపెట్టి నేటి సమాజానికి ఆదర్శ మూర్తి వీరవనిత చిట్యాల ఐలమ్మ ఐతే నిరుపేద కుటుంబంలో పుట్టి ఉద్యమాల గుండెకాయ ఉస్మానియా యూనివర్సిటీలో తెలుగు ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తూ పేద విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చిన ఉత్తమ ఆచార్యురాలు "వీరనారి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం" వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సూర్యా ధనంజయ్ ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగల యాదగిరి తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు,టిఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతూరి రవి. రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు మాట్లాడుతూ త్వరితగతిన వీరనారి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం బోర్డులు మార్చేలా , తల్లి విగ్రహం ఏర్పాటు తదితర పనులు పూర్తి చేయాలని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి ని కలిసి కోరతామని వారన్నారు.



## తార్నాక వాటర్ వర్క్స్ మేనేజర్ గా కుశాల్ కుమార్

### నగర డిప్యూటీ మేయర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మేనేజర్ కుషాల్ కుమార్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ నవంబర్ 7 ....సికింద్రాబాద్ నియోజకవర్గ%శీ% పరిధిలోని తార్నాక డివిజన్‌కు నూతనంగా జలమండలి మేనేజర్‌గా నియమితులై పదవి బాధ్యతలు స్వీకరించిన కుషాల్ కుమార్ బుధవారం గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డిని వారి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ డివిజన్‌లో మరింత అభివృద్ధి పనులు చేపట్టేందుకు పలు సూచనలు ఇచ్చారు. అలాగే డివిజన్‌లోని సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆయనకు ఆదేశించారు.



## దేవరకొండ ఎల్ఐసి లో ఉత్తమ సేవలందించిన ఏఏఓ లకు సత్కారం

### బదిలీపై వెళ్తున్న శంకర్ నాయక్, లచ్చిరాం నాయక్ లను సన్మానం

దేవరకొండ నవంబర్ 07 వార్త మిర్రర్ దేవరకొండ పట్టణంలో స్థానిక ఎల్ఐసి కార్యాలయంలో గత మూడు సంవత్సరాలుగా ఉత్తమ సేవలు అందించి హైదరాబాద్ డివిజన్ కు బదిలీపై వెళ్తున్న శంకర్ నాయక్, లచ్చిరాం నాయక్ లకు బ్రాంచ్ సీనియర్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ అధ్యక్షతన బ్రాంచ్ కార్యాలయంలో వీడ్కోల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథులుగా ఆల్ ఇండియా సెక్రెటరీ జనరల్ గాజుల రాజేష్ సౌత్ సెంట్రల్ జోన్ కోశాధికారి బుడిగ వెంకటయ్య ను హాజరై వారి సేవలను కొనియాడారు. అనంతరం బ్రాంచ్ లియాఫీ అధ్యక్షులు సపవాత్ నిరంజన్ ప్రధాన కార్యదర్శి పల్సర్ శంకరయ్య కోశాధికారి నోముల రాములు డివిజన్ నాయకులు అహ్మద్ పాషా జి మార్కండేయ లు కే బుచ్చిరెడ్డి అనపర్తి లక్ష్మయ్య ఎల్లయ్య రామలింగం లు కార్యాలయంలో గత మూడు సంవత్సరాలుగా వాళ్ళు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం బ్రాంచ్ డెవలప్మెంట్ ఆఫీసర్ లు లిమియా నాయక్ శంకర్ లు ఏ ఏ ఓ లుగా లచ్చిరాం నాయక్ శంకర్ నాయక్ లు గడిచిన మూడు సంవత్సరాల కాలంలో దేవరకొండ ఎల్ఐసి కార్యాలయంలో ఏజెంట్లకు భీమా దారులకు వారి అందించిన సేవలు సహకారాలు చాలా ఉన్నాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు బ్రాంచ్ సిబ్బంది ఏజెంట్స్ తోటి కార్యాలయ మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించి మద్దతు ధర, బోనస్ పొందాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిర్యాలగూడ నవంబర్ 7:- (వార్త మిర్రర్ ప్రతినిధి) రైతులు పండించిన ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర, ప్రభుత్వం ప్రకటించిన బోనస్ పొందాలని నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలం యాద్గారిపల్లి గ్రామపంచాయతీ శివారులోని వైష్ణవి రైస్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ను ఆమె సందర్శించారు. అనంతరం విలేకరులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నల్గొండ జిల్లా వ్యాప్తంగా 340 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని, అందులో 82 సన్న రకం, 258 దొడ్డు రకం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఖరీఫ్ సీజన్లో 7.5లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందన్నారు. 2.80 లక్షల మెట్రిక్ టన్నుల సన్న రకం ధాన్యం కాగా, 4.70 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం దాన్యం రానుందని ఆమె తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలలో ఇప్పటివరకు సుమారు 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని, అందుకు గాను 7 కోట్ల రూపాయల డబ్బును రైతులకు చెల్లించడం జరిగిందన్నారు. రైతులు తొందరపడి ధాన్యాన్ని విక్రయించరాదని, ధాన్యాన్ని ఆరబెట్టి నాణ్యత ప్రమాణాలతో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి, మద్దతు ధర బోనస్ పొందాలని ఆమె కోరారు. రైతులు తమ ధానాన్ని నిల్వ చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ఆ6 గోదాములను ఏర్పాటు చేశామని రైతులు సద్వినియోగం చేసుకొని మంచి ధర వచ్చిన ఇప్పుడే ధాన్యాన్ని విక్రయించు



కోవాలన్నారు. ప్రభుత్వం ప్రతి గింజను కొనుగోలు చేస్తుందన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, జిల్లా పౌరసరఫరా శాఖ అధికారి వెంకటేశ్వర్లు, మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు, పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ ఎస్కే.జావీద్, ఏడిఏ బి.దేవ్ సింగ్, ఎంఏవో సైదా నాయక్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, వైష్ణవి రైస్ మిల్ చైర్మన్ కర్నాటి లక్ష్మీనారాయణ, మిర్యాల మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ చౌదరి బాబి, ఆర్ఐ సత్యనారాయణ పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వే ఇండ్ల గుర్తింపు స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

మిర్యాలగూడ నవంబర్ 7:-( వార్త మిర్రర్) రాష్ట్ర ప్రభుత్వం పతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక రాజకీయ విద్య ఉపాధి కుల సర్వేలో భాగంగా నల్లగొండ జిల్లాలో ఇళ్ల గుర్తింపు, స్టికరింగ పనులు శుక్రవారం కల్లా వంద శాతం పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని ఐదో వార్డు వార్డు ఈదులగూడలో గురువారం సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేఖరులతో మాట్లాడుతూ జిల్లాల్లో సుమారు 9,02,000 ఇళ్లున్నాయని సర్వే పకడ్బందీగా పారదర్శకంగా జాగ్రత్తగా చేస్తున్నారని ఆమె అన్నారు. గురువారం ఉదయం 11 కల్లా 27 శాతం, సాయంత్రం కల్లా సుమారు 68 శాతం పూర్తి స్టికరింగ్ పనులు పూర్తి అవుతాయని ఆమె తెలిపారు. ఈ నెల9 నుండి ఇంటింటి సర్వే మొదలవుతుందని 75 ప్రశ్నావళికి సరైన విధంగా సమాచారం ఇచ్చి ఎన్యుమెరేటర్లకు ప్రజలు సహకరించాలని కోరారు. అదేవిధంగా సర్వే పరిశీలిస్తూ ఇంటింటికీ అతికించే స్టిక్కర్ లోని కాలంలో సమాచారం ఉండాలని తప్పులు దొర్లవద్దని పేర్కొన్నారు. ఇంటిలో ఎన్ని కుటుంబిలుంటున్నాయని తెలుసుకున్నారా ఎన్యుమెరేటర్ బొందు పార్వతి ని అడగ్గా ఇంటి యజమాని అడిగి తెలుసుకున్నానన్నారు. సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆమె కోరారు. అనంతరం మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో సర్వేను పరిశీలించారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్, తహసీల్దార్ ఎన్. హరిబాబు, మున్సిపల్ కమిషనర్ ఎండీ.యూసుఫ్, ఎంఈఓ బాలునాయక్, డిఇఇ వెంకన్న,



రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరి, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, ఆర్ఐలు సత్యనారాయణ, టీ. రామకృష్ణ, స్పెషల్ ఆఫీసర్ బి. దేవ్ సింగ్, ఎంఎఓ సైదా నాయక్, ఎంపిఓ ఎం.రమేష్ అధికారులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదగిరిగుట్టలో రియల్ ఎస్టేట్ కు పూర్వవైభవం తీసుకురావాలి.

### (వైటిడిఏ )ను రద్దు చేసి (డిటిసిపి )గా అనుమతులు కల్పించాలి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు యాదాద్రి దివ్య క్షేత్రానికి తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సమేతంగా విచ్చేస్తున్న ముఖ్యమంత్రి గారికి యాదాద్రి రియల్ ఎస్టేట్ అసోసియేషన్ కమిటీ తరఫున విన్నపం చేస్తున్నారు, యాదాద్రి దివ్య క్షేత్రంగా ఏర్పాటు చేసి యాదగిరిగుట్ట అభివృద్ధిలో భాగంగా ఏర్పాటు చేసిన ( వై టి డి ఏ) యాదాద్రి టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ ఏర్పాటుచేసి, గత ప్రభుత్వం ఈ ప్రాంతంలో గుట్ట చుట్టూ ఆరు కిలోమీటర్ల పరిధిలో 150 ఫీట్ల రింగ్ రోడ్డు ని పాత లక్ష్మీనరసింహస్వామి 60 ఫీట్ల రోడ్డులను, యాదాద్రి ఆలయ సమీపంలోని గ్రామాల అభివృద్ధి, బస్వాపురం రిజర్వాయర్ డెవలప్మెంట్, పనులను తక్షణమే ప్రారంభించాలని తెలిపారు, ప్రస్తుతం యాదగిరిగుట్టలో రియల్ ఎస్టేట్ వ్యాపారం "కోమా"లోకి వెళ్లిందని తెలిపారు, యాదాద్రి దివ్య క్షేత్రంలో కోట్లాదిమంది ప్రజలు ఓపెన్ ప్లాట్స్ పై ఇన్వెస్ట్ చేశారని తెలిపారు ప్రస్తుతం రియల్ ఎస్టేట్ పూర్తిగా పడిపోయింది అని యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి భక్తులు ఆలయ పరిసరాల్లో ఇన్వెస్ట్ చేసిన రాష్ట్ర ప్రజలు అయోమయంలో ఉన్నారని తెలిపారు , రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని పూర్వ వైభవానికి తీసుకురావాలని రియాల్టర్స్ తెలిపారు, (వై టి డి ఏ) నిబంధనలు రియల్ ఎస్టేట్ కు కఠినంగా ఉన్నాయని, వీటిని రద్దుచేసి (డిటిసిపి) గా ప్రభుత్వం పర్మిషన్ లు ఇవ్వాలని తెలిపారు గతంలో వేసిన జి పి లేఔట్ లో రిజిస్ట్రేషన్ కు అవకాశం కల్పించాలని కోరారు, యాదాద్రి భువనగిరి జిల్లా రియాల్టర్స్ అసోసియేషన్ సభ్యులు కోరారు

## 61,62 వార్డు మల్కాపురం, ప్రకాష్ నగర్ లో లిప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించిన



విశాఖపట్నం వార్త మిర్రర్ ఎమ్మెల్యే గణబాబు ఆధ్వర్యంలోప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సామాజిక పింఛన్లు, ఇళ్ల స్థలాలు మంజూరు, కొత్త రేషన్ కార్డులు మంజూరు. ఇంటి పనుల పేరు మార్పుల కొరకు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. అప్పటికప్పుడు అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే గణబాబు పరిష్కారానికి చొరవ చూపారు, ప్రజా ప్రతినిధులు ఉన్నతాధికారులతో త్వరితగతన సమస్యల పరిష్కారం లాంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించడం స్థానిక ప్రజలు ఎంతో సంతోషాన్ని వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో జోన్-5, జోనల్ కమిషనర్ బి.రాము. విద్యుత్ అధికారులు ఏ డి , జీవీఎంసీ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయర్స్, హౌసింగ్ అధికారులు, సచివాలయం ఉద్యోగులు మరియు స్థానిక వార్డ్ తెలుగుదేశం నాయకులు జ్యో౾తెదేపా నాయకులు పాల్గొన్నారు



## విజయసాయిరెడ్డి తో వాసుపల్లి కలయిక

విశాఖపట్నం వార్త మిర్రర్ ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త విజయ సాయి రెడ్డిని గురువారం ఉదయం విశాఖలో జరిగిన ఓ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ కలిశారు. నూతనంగా ఉత్తరాంధ్ర జిల్లాలకు ఇన్చార్జిగా విజయసాయిరెడ్డి నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పుష్పగుచ్చం అందజేశారు. ప్రస్తుత కేంద్ర రాష్ట్ర రాజకీయ అంశాల పట్ల కాసేపు ముచ్చటించారు. అలాగే వైసిపి పూర్వవైభవం, పార్టీ అభివృద్ధి భవిష్యత్తు కార్యాచరణ వివిధ రాజకీయేతర విషయాలపై మాట్లాడుకున్నారు.

## రెండోసారి ఎన్నికైన చౌటుప్పల్ మండల సిపిఎం పార్టీ నూతన కార్యదర్శి గంగాదేవి సైదులు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 07

చౌటుప్పల్ మండల సిపిఐఎం పార్టీ నూతన కార్యదర్శిగా తిరిగి రెండోసారి గంగాదేవి సైదులు బుధవారం జరిగిన 8వ మండల మహాసభలో ఎన్నికయ్యారు.చౌటుప్పల్ మండలం మందోల్లగూడెం గ్రామానికి చెందిన గంగాదేవి సైదులు ముదిరాజ్ కులానికి చెందినవారు.చిన్నప్పుడే బాల్య దశ నుంచే కీర్తిశేషులు కామ్రేడ్ కందాల రంగారెడ్డి ఉద్యమాలకు ఆకర్షితులై 1987లో సిపిఎం పార్టీలో సభ్యత్వాన్ని తీసుకున్నారు. అంతకుముందు ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ సంఘాలలో విద్యార్థుల సమస్యలపై గంగాదేవి సైదులు ఎన్నో కార్యక్రమాలు చేశారు.సిపిఐఎం పార్టీ మండల కమిటీ సభ్యులుగా మందోల్లగూడెం శాఖ కార్యదర్శిగా నిర్వహిస్తూ గ్రామంలో మండలంలో అనేక ఉద్యమాలు సైదులు నిర్వహించారు.2021 చౌటుప్పల్ మండలం దండ మల్కాపురం గ్రామంలో నిర్వహించిన 7వ మహాసభలో మొదటిసారిగా మండల కార్యదర్శిగా ఎన్నికై మళ్లీ రెండోసారిగా నూతన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా గంగాదేవి సైదులు మాట్లాడుతూ సిపిఐఎం పార్టీని కందాల రంగారెడ్డి పగిల్ల రాంరెడ్డి బొరెం జనార్దన్ రెడ్డి ఆశయ సాధన కోసం చౌటుప్పల్ మండలంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నీ ప్రతి గ్రామ గ్రామాన నా వంతు మరింత బలోపేతానికి కృషి చేస్తానని సైదులు అన్నారు.గడిచిన 3 సంవత్సరాల కాలంలో చౌటుప్పల్ మండలంలో ఏ పార్టీ చేయని ఉద్యమాలు సిపిఐఎం పార్టీ ఆధ్వర్యలో నిర్వహించానని సైదులు చెప్పారు.దండు మల్కాపురం గ్రామంలో కాందీసీకుల భూములపై,ధరణి భూ సమస్యలపై,రేషన్ కార్డులపై ఆర్డిఓ,ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా రాస్తారోకోలు నిర్వహించానని ఆయన తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐఎం పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం 8వ మండల మహాసభ నుంచే ప్రతి గ్రామ గ్రామాన సిపిఎం పార్టీ జెండాను తీసుకెళ్తానని ఆయన చెప్పారు. పార్టీ కార్యక్రమాల కోసం నా సొంత ఖర్చులతో పార్టీ ఉద్యమాల కోసం ఖర్చు చేస్తున్నానని,నిరంతరం మండల కేంద్రంలో ఉంటూ పార్టీ నాయకులకు కార్యకర్తలకు 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పార్టీ కోసం పని చేస్తున్నారని గంగాదేవి సైదులు తెలిపారు...



## మాదిగల ఆత్మీయుల సమ్మేళనం విజయవంతం చేయాలి

### - ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 07

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఈనెల 10వ తేదీన నిర్వహిస్తున్న మాదిగల ఆత్మీయుల సమ్మేళన కార్యక్రమానికి మాదిగ జాతిలో పుట్టిన ప్రతి బిడ్డ పార్టీలక తీతంగా హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగఅన్నారు.తనంతరం మాట్లాడుతూ సమాజంలో మాదిగ జాతికి జరుగుతున్న అన్యాయాల పట్ల వివక్షత పట్ల ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు పైన అవగాహన కల్పించడం కోసమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని అన్నారు. సభ స్థలం పాలక ఎస్టేట్‌పాత ఎల్లమ్మ గుడి వెనక ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ప్రారంభించడం జరుగుతుంది. ఈ యొక్క కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా నలుమూలల నుండి ప్రతి మాదిగ బిడ్డ పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు..